కావలెను
విశాఖ సమాచారమ్
తెలుగు దినపత్రిక
కార్యాలయం నందు పని చేయుటకు
విలేఖరులు కావలెను.
సెల్: 9393949345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

విశాఖ సమాచారమ్

Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.

RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 303 విశాఖపట్నం, 21 సెప్టెంబరు 2023 గురువారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

విజయ దశమి నుంచి విశాఖ నుంచే పాలన

ఏపీ కేబినెట్ కీలక నిర్ణయాలు ..!

అమరావతి, సెప్టెంబర్ 20: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఏపీ కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. విజయ దశమి నుంచి విశాఖపట్నం నుంచి ప్రభుత్వ పాలనను ప్రారంభించాలని, అప్పటికే ప్రభుత్వ కార్యాలయాలను విశాఖకు తరలించాలని కేబినెట్ నిర్ణయించింది. బుధవారం ఉదయం 11 గంటలకు ప్రారంభమైన ఈ కేబినెట్ సమావేశం ప్రభుత్వ ఉద్యోగులకు వరాలను కురిపించింది. ప్రభుత్వ ఉద్యోగులకు జీపీఎస్ అమలు బిల్లుకు ఆమోదం తెలపడంతో పాటు, ఉద్యోగి రిటైర్ అయిన సమయానికి ఇంటి స్థలం లేనివారికి కచ్చితంగా ఇంటిస్థలం ఉండాలని, ఇది ప్రభుత్వ బాధ్యతగా ఉండాలని నిర్ణయించింది. అలాగే రిటైర్ అయిన తర్వాత కూడా ఉద్యోగులు, వారి పిల్లలు కూడా ఆరోగ్య శ్రీ కింద అందరూ కవర్ అయ్యేలా చూడాలని, విరమణ తర్వాత కూడా పిల్లల చదువులకు ఫీజు రియింబర్స్‌మెంట్ కింద కూడా ప్రయోజనాలు అందేలా చూడాలని,

(మిగతా 2లో)

తెలుగు భాషాభివృద్ధికి త్వరలో వెబ్ సైట్ రూపొందిస్తాం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): తెలుగు సాహిత్యానికి ఉత్తరాంధ్ర పుట్టినిల్లువంటిదని ఇక్కడ నుండి ఎంతో మంది కవులు, పండితులు భాషాభిమానులు తెలుగు అభివృద్ధికి కృషి చేశారని ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం మరియు తెలుగు భాషా అభివృద్ధి ప్రాధికార సంస్థ అధ్యక్షులు పి.విజయబాబు అన్నారు . బుధవారం ఉదయం స్థానిక ప్రభుత్వ అతిథిగృహంలో పత్రికా ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశం లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన తెలుగు భాషాభివృద్ధికి కృషి చేసిన మహాను భావులు ఉత్తరాంధ్రలో ఎంతో మంది ఉన్నారని తెలిపారు. త్వరలో కవులు, పండితులు భాషాభిమానులతో ఉత్తరాంధ్ర తెలుగు సాహిత్య సదస్సును నిర్వహిస్తామని తెలిపారు. తెలుగు అధికార భాషాకు ఇప్పటి వరకు ఎటువంటి వెబ్ సైట్ లేదని దానిని రూపొందించుటకు తన వంతు కృషి చేయడం జరుగుతుందన్నారు. పత్రికా ప్రతినిధులు రాజకీయాలను అతీతంగా తెలుగు భాషాభివృద్ధికి కృషి చేయాలని పిలుపు నిచ్చారు. త్వరలో తిరుపతిలో ఆధ్యాత్మిక భాషోత్సవాలు , పల్నాడులో దళిత సాహిత్య ఉత్సవాలు నిర్వహిస్తామన్నారు. రాష్ట్ర స్థాయిలో మరియు జిల్లా స్థాయిలో కోర్టు తీర్పులు తెలుగులో ఉండేటట్లు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. నేడు తాపీ దర్మారావు జయంతి మరియు గురజాడ జయంతి సందర్భంగా జిల్లాలో అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. గురజాడ నుండి వంగపండు వరకు అనేక మంది భాషాభిమనులు, కవులు, పండితులు తెలుగు బాషా అభివృద్ధికి ఎంతో కృషి చేశారని, జానపద కథాసాహిత్యం గురించి సూచనలు, సలహాలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అదే విధంగా తెలుగు భాషకు సేవ చేస్తున్న వారికి సత్కరించడం జరుగుతుందన్నారు. ఇప్పటి వరకు లేని చిన్నయ్యసూరిగారి విగ్రహాన్ని విజయవాడలో ఏర్పాటు చేసామన్నారు.

ఆధార్‌తో పది నిమిషాల్లోనే పాన్ కార్డు

శాశ్వత ఖాతా సంఖ్య (పాన్) అనేది ఇప్పుడు అన్ని అవసరాలకు తప్పనిసరైంది. ముఖ్యంగా పన్ను ప్రయోజనాలను పొందడంతో పాటు బ్యాంకింగ్ అవసరాల కోసం పాన్‌కార్డు ముఖ్యమైన ధ్రువీకరణ పత్రంగా మారింది. పాన్ కార్డు అంటే వ్యక్తులు, సంస్థలకు అదాయపు పన్ను శాఖ ద్వారా జారీ చేసే పది అంకెల ఆల్ఫాన్యూమరిక్ నంబర్. ఇది ప్రతి పన్ను చెల్లింపుదారులకు ఒక ప్రత్యేక గుర్తింపుగా ఉంటుంది. అలాగే వారి ఆర్థిక లావాదేవీలను ట్రాక్ చేయడానికి ఉపయోగిస్తారు. అయితే పాన్ కార్డుకు అప్లయ్ చేశాక ప్రింటింగ్, పోస్టేజ్, మాన్యువల్ హ్యాండ్లింగ్ కారణంగా భౌతిక పాన్‌కార్డు పొందే సంప్రదాయ ప్రక్రియకు కొంత సమయం పట్టవచ్చు. ఈ ప్రక్రియను వేగవంతం చేయడానికి ఈ-పాన్‌లు ఎలక్ట్రానిక్‌గా జనరేట్ అవుతాయి. ముఖ్యంగా జారీ సమయం గణనీయంగా తగ్గి కేవలం పది నిమిషాల్లోనే పాన్ నెంబర్ పొందవచ్చు.

ఈ-పాన్: ఈ-పాన్ సదుపాయం ఆధార్ నంబర్‌ను కలిగి ఉన్న దరఖాస్తుదారుల కోసం ప్రత్యేకంగా రూపొందించారు. తక్షణ పాన్ కేటాయించడం ఈ-పాన్ ప్రధాన విధుల్లో ఒకటి. పాన్ దరఖాస్తుదారులకు పీడీఎఫ్ రూపంలో జారీ చేస్తారు. ఈ సర్వీసు పూర్తిగా ఇది ఉచితం. ఈ-పాన్ అనేది ఆధార్ ఈ-కేవైసీ డేటా ఆధారంగా ఎలక్ట్రానిక్ ఫార్మాట్‌లో డిజిటల్ సంతకంతో జారీ చేసే పాన్‌కార్డు. తక్షణ ఈ-పాన్ సేవ వ్యక్తిగత పన్ను చెల్లింపుదారులందరికీ అందుబాటులో ఉంది.

ఈ-పాన్ ప్రయోజనాలు

సులభమైన, కాగితం రహిత ప్రక్రియ

మీకు కావలసిందల్లా ఆధార్ లింక్ చేసిన మొబైల్ నంబర్

ఈ-పాన్‌లు చట్టబద్ధంగా చెల్లుబాటు అయ్యేవి. అలాగే ఆదాయపు పన్ను రిటర్న్‌లను దాఖలు చేయడం, ఆర్థిక లావాదేవీలను నిర్వహించడం, కేవైసీ

(మిగతా 2లో)

ప్రస్తుతం జనసేనతో మాత్రమే పొత్తు ఉంది.. పురంధేశ్వరి

చంద్రబాబుతో భేటీ అనంతరం పవన్ కల్యాణ్ బీజేపీ, జనసేన పొత్తు ఉంటుందని.. కలిసే ఎన్నికలకు వెళ్తామని ఫుల్ క్లారిటీ ఇచ్చారు. అయితే, బీజేపీ కూడా తమతో కలిసి వస్తుందని ఆశిస్తున్నట్లు ఆరోజున తెలిపారు. అయితే, పవన్ కల్యాణ్ వ్యాఖ్యల అనంతరం మిత్ర పక్షమైన బీజేపీ పార్టీ నుంచి ఇంకా క్లారిటీ రాలేదు.. పవన్ కల్యాణ్ సూచనతో మూడు పార్టీలు కలిసే పోటీ చేస్తాయా..? లేక బీజేపీ వేరేగా పోటీ చేస్తుందా..? అనే విషయం ప్రస్తుతం ఏపీ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి కీలక వ్యాఖ్యలు చేశారు. పొత్తులపై అధిష్ఠానం సరైన సమయంలో నిర్ణయం తీసుకుంటుందంటూ బీజేపీ ఏపీ అధ్యక్షురాలు పురంధేశ్వరి పేర్కొన్నారు. ఎన్నికలకు మూడు, నాలుగు నెలల ముందు మాత్రమే పొత్తులపై పార్టీలో చర్చ జరుగుతుందన్నారు. పవన్ కల్యాణ్ ప్రస్తుతానికి ఎన్డీయేలో భాగస్వామిగా ఉన్నారని తెలిపారు. టీడీపీతో పొత్తుపై జాతీయ నాయకత్వంతో జనసేన అధినేత పవన్ కల్యాణ్ చర్చించిన తర్వాత బీజేపీ అధిష్ఠానం ఏ నిర్ణయం తీసుకున్నా కట్టుబడి ఉంటామని పురంధేశ్వరి స్పష్టంచేశారు. ప్రస్తుతానికి జనసేనతో మాత్రమే పొత్తు ఉందని.. ఎన్నికల సమయంలోనే పొత్తులపై తుది నిర్ణయం వస్తుందని తెలిపారు. అధిష్ఠానం నిర్ణయమే ఫైనల్ అంటూ పురంధేశ్వరి క్లారిటీ ఇచ్చారు.

చంద్రబాబు నాయుడు అరెస్టు

(మిగతా 2లో)

ఏపీపీఎస్సీ గ్రూప్-1 పరీక్ష విధానంలో మర్పులు

అమరావతి: ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) గ్రూప్-1 మెయిన్ పరీక్షల్లో డిస్క్రిప్టివ్ విధానం కాకుండా ఆబ్జెక్టివ్ విధానం అమలుపై సమాలోచనలు చేస్తున్నట్లు ఓ ప్రకటనలో తెలిపింది. గ్రూప్-1 మెయిన్ పరీక్షల నిర్వహణకు యూపీఎస్సీ బాట నుంచి ఏపీపీఎస్సీ వైదొలుగుతోంది. గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షలను డిస్క్రిప్టివ్ విధానంలో కాకుండా, ఆబ్జెక్టివ్ విధానంలో జరిపితే వాటి నియామకాల లక్ష్యమే దెబ్బతింటుందని పలువురు నిపుణులు అంటున్నారు. ఇలా చేయడం వల్ల యూపీఎస్సీ, ఏపీపీఎస్సీ మధ్య ఉన్న అనుసంధానం కూడా తెగిపోతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఏపీపీఎస్సీ తాజా ప్రకటనతో గ్రూప్-1 నోటిఫికేషన్ కోసం ఎదురుచూస్తూ ప్రస్తుత సిలబస్‌కు అనుగుణంగా సన్నద్ధమవుతున్న అభ్యర్థుల్లో గందరగోళం చోటు చేసుకుంది. వీరంతా నష్టపోయే ప్రమాదం ఉంది. అంతేకాకుండా యూపీఎస్సీ నిర్వహించే సివిల్ సర్వీసెస్‌లకు, గ్రూప్1 పరీక్షలకు ఉమ్మడిగా సన్నద్ధమయ్యే వీలు కోల్పోయినట్లవుతుంది. సివిల్స్, గ్రూప్ 1కు విడివిడిగా సన్నద్ధం కావాల్సి ఉంటుంది.

డిస్క్రిప్టివ్ విధానం అయితే అభ్యర్థుల తార్కిక జ్ఞానాన్ని అంచనా వేయడానికి, వారి ఆలోచనలను వివరించడానికి అవకాశం ఉంటుంది. ఆ అవకాశం ఆబ్జెక్టివ్ విధానంలో ఉండదు. అంతేకాకుండా కాపీయింగ్‌కు అవకాశం ఎక్కువ ఉంటుంది. ఆబ్జెక్టివ్ విధానంలోనైతే అభ్యర్థుల సామర్థ్యాన్ని అంచనా వేయడం కష్టమవుతుంది. ఐదు, ఆరు ప్రశ్నలకు ఆన్సర్ తెలియకపోతే అభ్యర్థులు మార్కుల విషయంలో ఎక్కువ నష్టపోయే ప్రమాదం

(మిగతా 2లో)

దొండపర్తి-అక్కయ్యపాలెం రోడ్డు విస్తరణకు సిద్ధం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): దొండపర్తి నుండి అక్కయ్యపాలెం 80 అడుగుల రోడ్డు విస్తరణ కొరకు ఆక్రమణలు తొలగించాలని జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయి కాంత్ వర్మ పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా 5వ జోన్ పరిధిలో దొండపర్తి, అక్కయ్యపాలెం, మహారాణి పార్లర్, న్యూ కాలనీ జంక్షన్ తదితర ప్రాంతాలలో పర్యటించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ దొండపర్తి జంక్షన్ నుండి అక్కయ్యపాలెం ఎన్ హెచ్ 5 వరకు 80 అడుగుల రోడ్డు విస్తరణ కొరకు ప్లాన్ పై అధికారులతో సమీక్షించి మార్కింగ్ చేయు విధానంపై అధికారులను అడిగి తెలుసుకున్నారు అలాగే ఆక్రమణలు ఉంటే వాటిని వెంటనే తొలగించాలని పనులు వేగవంతం చేయాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు మహారాణి పార్లర్ వద్ద ఉన్న జంక్షన్ ను అభివృద్ధి తో పాటు ఫౌంటెన్ పనులు పరిశీలించారు. అలాగే న్యూ కాలనీ జంక్షన్ వద్ద

(మిగతా 2లో)

WORLD ALZHEIMER'S MONTH
Never too early, never too late
Reduce risk now
Dementia Awareness Day
WORLD ALZHEIMER'S DAY
JOIN THE WALK TO RAISE AWARENESS ON DEMENTIA
Date & Time 21st Sep 2023 6.00 a.m.
Venue Kali Matha Temple, RK Beach Visahapatnam
Chief Guest
Dr A Mallikharjuna I.A.S
Collector & District Magistrate
Guests of Honor
Dr G Butchi Raju, Principal, Andhra Medical College
Dr P Ashok Kumar, Superintendent, King George Hospital
Dr K Venkateswarlu, Prof Emeritus, Dept of Neurology Andhra Medical College
Dr N N Raju, Prof of Psychiatry GVP Medical College
Sri G Sambasiva Rao, Chairman, Age Care Foundation
Dr N S Raju, Managing Trustee, Age Care Foundation Vice-President, Dementia India Alliance
Dr S Gopi, Prof & H.O.D., Dept. of Neurology Andhra Medical College
Event jointly organised by
Dementia India Alliance Bengaluru
Andhra Medical College Visakhapatnam
Sneha Sandhya Age Care Foundation Visakhapatnam
GVP Medical College Visakhapatnam
Inner Wheel Club Waltair
Rotary Club of Greater Visakha Visakhapatnam
Inner Wheel Club Visakhapatnam
Making every step count in the fight against Dementia

పంచాయతీ కార్యదర్శులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

విజయనగరం: పంచాయతీ కార్యదర్శులు సమర్థవంతమైన సేవలు అందించడానికి చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి డైరక్టరు జే. మురళి చెప్పారు. విజయనగరం జిల్లా పరిషత్తు సమావేశ మందిరం లో విజయనగరం మరియు పార్వతిపురం మన్యం జిల్లాల పంచాయతీ కార్యదర్శుల రిఫ్రెషర్ శిక్షణా కార్యక్రమంలో బుధవారం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. మూడంచెల పంచాయతీరాజ్ వ్యవస్థలో గ్రామస్థాయి స్థానిక ప్రభుత్వమైన గ్రామ పంచాయతీలకు పరిపాలన పరమైన అధికారాలను చట్టంలో కల్పించిందన్నారు. దీనిలో భాగంగా పరిపాలనలో సామర్థ్యాలను పెంపొందించడానికి ఈ రిఫ్రెషర్ శిక్షణా కార్యక్రమాలకు రూపకల్పన చేశామన్నారు. గ్రామ స్థాయి స్థానిక ప్రభుత్వాలకు సారథ్యం వహిస్తున్న కార్యదర్శులు తమకున్న అధారిటీ, అధికారంతో ప్రజోపయోగమైన పనులు చేపట్టి గ్రామా లను అభివృద్ధి చేయాలన్నారు.గ్రామ కంటం లోని ఇళ్ళు ఉన్న ప్రజలకు ఆస్తి హక్కు పత్రాలు ఇవ్వడానికి ప్రభుత్వం అమలు చేస్తున్న స్వమిత్వ కార్యక్రమంపై ప్రతి ఒక్కరు అవగాహన పెంపొందించుకోవాలని ఆయన కోరారు. పంచాయతీలలో అక్రమణలకు గురయిన ప్రభుత్వ ఆస్తులను కాపాడడంలో తీసుకునే చర్యలపై కేస్ స్టడీ ద్వారా వివరించారు. విధి నిర్వహణలో ఒత్తిడిని ఎదుర్కుంటున్న వారు మానసిక ప్రశాంతతను పొందడానికి ధ్యానం చక్కని సాధనమన్నారు. జిల్లా ఆఫీసు మాన్యువల్ సీసీఎ రూల్స్ పట్ల కూడా అవగాహన పెంపొందించుకొని ప్రజలకు సంక్షేమ పథకాలు అందించాలన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా పరిషత్తు ముఖ్య కార్య నిర్వహణాధికారి కే.రాజ్ కుమార్, ఏఓ ఏపీ కామేశ్వరరావు, శిక్షణాకేంద్రాల ఇంచార్జులు ఎ.దేవుడు, జయ రామ లక్ష్మి, రవికిరణ్, హార్టుల్చిస్ జిల్లా కోఆర్డినేటరు వి.ప్రసాదరావు, వాసుదేవరావు, రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కృష్ణా నది ట్రైబ్యునల్ లో ఏపీ ప్రభుత్వానికి ఎదురుదెబ్బ

ఏపీ ప్రభుత్వానికి కృష్ణా ట్రైబ్యునల్ లో ఎదురుదెబ్బ తగిలింది. పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకంపై ఇంటర్ లోకేటరీ అప్లికేషన్ ను ఏపీ ప్రభుత్వం వేసిన సంగతి తెలిసిందే. 90 టీఎంసీల నీటిని తెలంగాణ వాడకుండా ఆపాలంటూ ఇంటర్ లోకేటరీ అప్లికేషన్ లో కోరింది. అయితే ఈ అప్లికేషన్ ను ట్రైబ్యునల్ కొట్టివేసింది. దీన్ని విచారించే అధికారం తమకు లేదని... దీనికి తగిన వేదికను ఆశ్రయించాలని ప్రభుత్వానికి సూచించింది.

టీడీపీ చేస్తున్న రిలే నిరాహార దీక్షకి జనసేన సంఘీభావం

యలమంచిలి, (విశాఖ సమాచారమ్): చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ కు వ్యతిరేకంగా యలమంచిలి నియోజకవర్గ ప్రధాన కేంద్రమైన యలమంచిలిలో తెలుగుదేశం పార్టీ మాజి పార్లమెంటు సభ్యులు పప్పల చలపతిరావు,నియోజకవర్గ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావుల ఆధ్వర్యంలో 8వ రోజైన బుధవారం నాడు నిర్వహించిన రిలే నిరాహారదీక్షకు మధ్యాహ్నం జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి, యలమంచిలి నియోజకవర్గ ఇంచార్జ్ సుందరపు విజయ్ కుమార్ పాల్గొని సంఘీభావం తెలిపారు.అంతకు ముందు టీడీపీ, జనసేన నాయకులు ప్రధాన రహదారిపై మోకాళ్లపై కూర్చుని చంద్రబాబు నాయుడు ను వెంటనే విడుదల చేయాలంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేస్తున్న నియంత పాలనలో భాగంగా మాజి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అరెస్ట్ చేయడంపై తెలుగుదేశం పార్టీ నిరసన దీక్షకి జనసేన పార్టి తరపున సంఘీభావం తెలియజేస్తున్నామన్నారు. ఇదే విధంగా ముందు జనసేన టిడిపి కూటమి ప్రజల తరపున పోరాడి వచ్చే ఎన్నికలో ఉమ్మడి ప్రభుత్వం ఏర్పాటు చేయడమే ధ్యేయంగా కలిసి ముందుకు వెళ్తామన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రాజాన రమేష్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు కొలుకులురి విజయబాబు, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి రాజాన సూర్య నాగేశ్వరావు, రాష్ట్ర మహిళా కార్యనిర్వాహ కార్యదర్శి కడియం అనురాధ,జిల్లా అధికార ప్రతినిధి కాంట్రకోట చిరంజీవి,టీడీపీ, జనసేన టౌన్ పార్టి అధ్యక్షులు నానాజి,శ్రీను,మునగపాక మండలం టీడీపీ నాయకులు, నియోజకవర్గ జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎర్రవరం అంగన్వాడీ 2లో పోషకాహార మాసోత్సవాలు

యలమంచిలి, (విశాఖ సమాచారమ్): మున్సిపాలిటీలో 19వ వార్డు ఎర్రవరం సచివాలయ పరిధిలో గల అంగన్వాడీ 2 కేంద్రంలో మంగళవారం నాడు పోషకాహార మాసోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న వార్డు కౌన్సిలర్ పిట్టా సత్తి బాబు, కో-అప్షన్ సభ్యులు దూది నర్సింహ మూర్తి పాల్గొని అంగన్వాడీ కార్యకర్తలు ఆ కేంద్రంలో ప్రదర్శించిన వివిధ పదార్థాలును పరిశీలించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ సత్తిబాబు మాట్లాడుతూ పోషకాహార విలువలపై గర్భిణీలకు, బాలింతలకు, చిన్నారులకు పోషక విలువలతో కూడిన ఆహారం ఎంతో శ్రేయస్కరమని, మనం తినే ఆహారంతో పాటు ప్రతిరోజు గుడ్డు పాలు ఆకుకూరలు మెనూ లో ఉండాలని ఐరన్,రక్తం పెరగడానికి మునగాకును 18 రకాలుగా తీసుకోవచ్చని అదేవిధంగా ప్రతిరోజు ఒక నిమ్మకాయ ముక్కని ఆహారంలో తీసుకున్నట్లయితే శరీరానికి కావాల్సిన ఐరన్ ఏర్పడుతుందని మెరుగైన పోషకాహారం, మంచి ఆరోగ్యం, పరిశుభ్రత, చిరుధాన్యాల ప్రాముఖ్యత, రక్తహీనత నివారణ చర్యలు, స్వచ్ఛత, ఇమ్యూనైజేషన్ పై పలు విషయాలను చెప్పారు. ప్రతి అంగన్వాడీ కార్యకర్త ఎప్పటికప్పుడు గర్భిణీ, బాలింతలకు పోషకాహార విలువల ప్రాముఖ్యతను తెలిసేలా బాధ్యతను వహించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు సియాద్రి శ్రీను పాల్గొన్నారు.

పంచాంగం

గురువారం 21-09-2023
శోభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయణం వర్షరుతువు
భాద్రపద మాసం

తిథి : శు. షష్టి ఉ. 09.59
నక్షత్రం : అనూరాధ ప. 12.47
వర్జ్యం : సా. 06.17 ల 07.51

ప్రజా సంక్షేమమే ఈ ప్రభుత్వ ధ్యేయం: కె.కె రాజు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): గడపగడపకు మన ప్రభుత్వము కార్యక్రమంలో భాగంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం 14వార్డు నరసింహనగర్-1, సచివాలయం 1086251 ఎఎస్ఆర్ నగర్ ప్రాంతంలో విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త,రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు 14వార్డు కార్పొరేటర్ కె.అనిల్ కుమార్ రాజుతో కలిసి పర్యటించారు.ఈ కార్యక్రమంలో బాగంగా ఇంటింటికి వెళ్ళి ఇప్పటివరకు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ ఫలాలను వివరిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ పర్యటించారు.

ఈ సందర్భంగా కె.కె రాజు మాట్లాడుతూ పేద ప్రజలకు ఆర్థిక స్వావలంబన చేకూర్చడమే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నారని అన్నారు

ప్రతి గడపలోనూ ప్రజలు వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి పాలన పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని, ఇదే తమ ప్రభుత్వ పాలదర్శ పాలనకు నిదర్శనమని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కిరణ్ రాజు,జిల్లా యువజన విభాగం అధ్యక్షులు అళ్ళ శివ గణేష్,మరియు క్రతియ సమితి పెద్దలు 14వార్డు నాయకులు. ఆదిరెడ్డి అప్పారావు, పి ప్రవీణ్ వర్మ, కె.సత్యనారాయణ కోదూరి సుశీల, భోగలింగశ్వరరావు, సీనియర్ నాయకులు షేఖ్ బాబ్జి,జీపీఎంసీ అధికారులు,సచివాలయం సిబ్బంది, వాలంటరీ సిబ్బంది, ఆర్‌పిలు తదితరులు పాల్గొన్నారు.

కార్ ప్రయాణంలో సీట్ బెల్టు ధారణపై వినాయక విగ్రహంతో అవగాహన

యలమంచిలి, (విశాఖ సమాచారమ్): పట్టణంలో జాతీయ రహదారి పక్కన నూతనంగా నిర్మించిన టిడ్కో గృహ సముదాయంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపంలో వినాయకుడిని మూడో రోజు బుధవారం రాత్రి వినాయక అనుపు కార్యక్రమం భక్తులు విన్నూత్నముగా నిర్వహించారు. వినాయకుడి విగ్రహాన్ని ముందు సీట్ లో కూర్చుండ బెట్టి ప్రజలకు కార్ లో ప్రయాణిస్తున్నప్పుడు సీట్ బెల్ట్ వాడకంపై అవగాహన కల్పించేలా ప్రజలకు సందేశం ఇచ్చేటట్టు వీడ్కోలు కార్యక్రమం ఏర్పాటు చేశారు. టిడ్కో గృహ సముదాయం లో ఊరేగింపు అనంతరం మున్సిపాలిటీకి సమీపంలో నారాయణపురం ప్రధాన రహదారి పక్కన గల శారద నది లో నిమజ్జనం నిర్వహించారు . రహదారి గుండా భక్తులు కార్ లో వినాయకుడి చూసి ఆశ్చర్యం వ్యక్తం చేశారు

ముడసర్లోవ పార్కు ఆధునీకరణకు ప్రణాళికలు సిద్ధం చేయండి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ముడసర్లోవ పార్కు ఆధునికరణకు ప్రణాళికలు సిద్ధం చేయాలని జివిఎంసి కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ జివిఎంసి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా ముడసర్లోవ పార్కును సందర్శించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఆధునికరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు, పార్కును సందర్శకులు కొరకు ఆకర్షణీయంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. పార్కులో ఏర్చు మొక్కల అధికంగా ఉన్నాయని వాటిని తొలగించాలని అధికారులను ఆదేశించారు. మొక్కలకు రక్షణగా వేసిన గ్రిల్స్ పాడైనందున అవి ఎక్కడబడితే అక్కడ గుట్టలు గుట్టలుగా ఉన్నాయని వాటిని మెకానికల్ విభాగపు అధికారులకు అప్పజెప్పాలని డిడిహెచ్ దామోద రావును ఆదేశించారు.

తదుపరి రామకృష్ణాపురంలో ఓపెన్ డ్రైన్ నిర్మాణం పనులు ఇంకా మొదలు పెట్టలేదని పనులు వెంటనే మొదలయ్యేలా చర్యలు చేపట్టాలని పర్యవేక్షక ఇంజనీరు శ్యాంసన్ రాజును ఆదేశించారు. రామకృష్ణాపురం పరిసర ప్రాంతాలలో పారిశుధ్య పనులు పరిశీలించి, పారిశుధ్యంలో నిర్లక్ష్యం వహించరాదని ఏ రోజు చెత్త అదే రోజు తరలించాలని ప్రజా ఆరోగ్యపు అధికారులను ఆదేశించారు.

ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి, కార్యనిర్వాహక ఇంజినీర్ మల్లురాజు, ఎఎంఓహెచ్ డాక్టర్ కిషోర్, ఉప కార్యనిర్వాహక ఇంజినీర్ వంశి తదితరులు పాల్గొన్నారు.

విజయ దశమి నుంచి విశాఖ నుంచే పాలన

ఇందుకు కావాల్సిన చర్యలను ప్రభుత్వం తీసుకోవాలని నిర్ణయించింది.

ఇవే కాక రాష్ట్రంలోని ప్రైవేటు యూనివర్సిటీల చట్టంలో సవరణపై బిల్లుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ప్రఖ్యాత యూనివర్సిటీలతో సంయుక్త సర్టిఫికేషన్ ఉండేలా చట్ట సవరణ, ఇందులో చదువుతున్న విద్యార్థుల డిగ్రీలకు జాయింట్ సర్టిఫికేషన్, ప్రైవేటు యూనివర్సిటీల్లో కూడా నాణ్యత ఉండేలా ఈ చర్యలు వంటి పలు మార్పులను చేయడం వల్ల పిల్లలకు మంచి జరుగుతుందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశం ఆశాభావం వ్యక్తం చేసింది. ఇలా మొత్తం 49 అంశాలపై చర్చించిన ఏపీ కేబినెట్.. ఏపీ వైద్య విధాన పరిషత్ సవరణ బిల్లు, జగనన్న ఆరోగ్య సురక్ష పథకం పనితీరు, ఆంధ్రప్రదేశ్ ఆధార్ సవరణ బిల్లు, భూదాన్, గ్రామదాన్ చట్ట సవరణ బిల్లు వంటి వాటిపై చర్చించిందని సమాచారం.

ఆధార్‌తో పది నిమిషాల్లోనే పాన్ కార్డు

అవసరాలను నెరవేర్చడం వంటి పాన్ అవసరమయ్యే అన్ని ప్రయోజనాల కోసం విస్తృతంగా ఆమోదిస్తారు.

ఈ-పాన్ పొందడానికి దశలు

ముందుగా ఆదాయపు పన్ను శాఖ ఈ-ఫైలింగ్ పోర్టల్‌ని సందర్శించాలి

స్టెప్-1: ఈ-ఫైలింగ్ పోర్టల్ హోమ్‌పేజీకి వెళ్లి తక్షణ ఈ-పాన్ క్లిక్ చేయాలి.

స్టెప్-2: ఈ-పాన్ పేజీలో కొత్త ఈ-పాన్ పొందు క్లిక్ చేయాలి.

స్టెప్-3: గెట్ న్యూ ఈ-పాన్ పేజీలో మీ 12-అంకెల ఆధార్ నంబర్‌ను నమోదు చేసి, నేను నిర్ధారిస్తున్నాను చెక్‌బాక్స్‌ని ఎంచుకుని కొనసాగించు క్లిక్ చేయాలి.

స్టెప్-4: ఓటీపీ ధ్రువీకరణ పేజీలో నేను సమ్మతి నిబంధనలను చదివాను, తదుపరి కొనసాగడానికి అంగీకరిస్తున్నాను క్లిక్ చేయాలి. కొనసాగించు క్లిక్ చేయాలి.

స్టెప్-5: ఓటీపీ ధ్రువీకరణ పేజీలో ఆధార్‌తో లింక్ చేసిన మొబైల్ నంబర్‌లో అందుకున్న 6-అంకెల ఓటీపీని నమోదు చేయండి. యూఐడీఏఐతో ఆధార్ వివరాలను ధ్రువీకరించడానికి చెక్‌బాక్స్‌ని ఎంచుకుని కొనసాగించు క్లిక్ చేయాలి.

స్టెప్-6: ఆధార్ వివరాలని ధ్రువీకరించండి పేజీలో నేను దానిని అంగీకరిస్తున్నాను చెక్‌బాక్స్‌ని ఎంచుకుని కొనసాగించు క్లిక్ చేయండి.

అప్లికేషన్‌ను విజయవంతంగా సమర్పించాక రసీదు సంఖ్యతో పాటు విజయవంతమైన సందేశం ప్రదర్శిస్తారు. భవిష్యత్ సూచన కోసం అక్నాలెడ్జిమెంట్ ఐడీని నోట్ చేసుకోండి. ఆధార్‌లో లింక్ చేసిన మీ మొబైల్ నంబర్‌కు మీరు నిర్ధారణ సందేశాన్ని కూడా అందుకుంటారు.

ప్రస్తుతం జనసేనతో మైత్రిమే పొత్తు ఉంది.. పురంధేశ్వరి

వెనుక బీజేపీ హస్తం ఉందన్న విషయంపై పురంధేశ్వరి మరోసారి క్లారిటీ ఇచ్చారు. చంద్రబాబు అరెస్టుతో బీజేపీకి, కేంద్రానికి సంబంధం లేదన్నారు పురందేశ్వరి. ఆయన్ను అరెస్టు చేసిన విధానం సరిగా లేదని మొట్టమొదటిసారిగా ఖండించిన పార్టీ బీజేపీయే అన్నారు. విచారణ సంస్థ రాష్ట్ర పరిధిలో ఉందని.. కోర్టు పరిధిలో ఉండగా ఈకేసుపై మాట్లాడటం సరికాదన్నారు. చంద్రబాబు అరెస్టుకు కేంద్రానికి సంబంధం లేదు. CID రాష్ట్ర పరిధిలో ఉంటుందని, కోర్టు పరిధిలో అంశాలపై చర్చించడం సరికాదంటూ పురందేశ్వరి వ్యాఖ్యానించారు.

ఏపీ మద్యం విధానంలో అక్రమాలు

ఏపీలో అమలు అవుతున్న మద్యం విధానంలో అవినీతి అక్రమాలు జరిగాయంటూ పురందేశ్వరి ఆరోపించారు. నాసిరకం మద్యం విక్రయిస్తూ వందల కోట్లు కొల్లగొడుతున్నారని.. దీనిపై విచారణ జరిపించాలని కేంద్రానికి లేఖ రాస్తామని పురంధేశ్వరి పేర్కొన్నారు. మద్యం విధానంలో భారీగా అవినీతి చోటుచేసుకుంటోంది.. ఏపీలో మద్యం అక్రమాలపై విచారణ జరిపించాలని కేంద్ర హోంమంత్రికి ఫిర్యాదు చేస్తామని పేర్కొన్నారు.

ఏపీపీఎస్సీ గ్రూప్-1 పరీక్ష విధానంలో మర్పులు

ఉంది. డిస్క్రిప్టివ్ విధానంలో అయితే ఆ అవకాశం ఉండదు. రాసినంత మేర మార్కులు వస్తాయనే ఆశా భావం అభ్యర్థుల్లో ఉంటుంది. ఆబ్జెక్టివ్ విధానంలో అభ్యర్థుల ర్యాంకింగ్ అదృష్టంపై ఆధారపడి ఉంటుంది. డిస్క్రిప్టివ్ విధానమైతే అభ్యర్థి తమ ఆలోచనలను ప్రజెంట్ చేసే విధానం, ఎలా రాస్తున్నారు, వారి సమయపాలన, విషయావగాహన, ఏకాగ్రత వంటి పలు అంశాలను మూల్యాంకనం సమయంలో పరిగణలోకి తీసుకోవడానికి అవకాశం ఉంటుంది. ఆంధ్రప్రదేశ్‌లో తొలిసారి ఈ ప్రతిపాదన తెరమీదకి వచ్చింది. ప్రస్తుతం మహారాష్ట్రలో ఆబ్జెక్టివ్ విధానంలో గ్రూప్-1 మెయిన్స్ నిర్వహిస్తున్నారు. ఈ విధానంలో ఉన్న లోపాలను గ్రహించిన ఆ రాష్ట్ర ప్రభుత్వం డిస్క్రిప్టివ్ పద్ధతిలో మెయిన్స్ పరీక్షలు జరపాలని యోచిస్తోంది. దీనిపై మహారాష్ట్రలో నిరుద్యోగులు ఆందోళన చేయడంతో.. ప్రస్తుతానికి డిస్క్రిప్టివ్ విధానాన్ని 2025 వరకు వాయిదా వేస్తున్నట్టు ఆ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది.

ప్రొఫెసర్ల కొరతే కారణమా..?

ఏపీపీఎస్సీ చైర్మన్ గౌతం సవాంగ్ మాట్లాడుతూ.. గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షల్లో సబ్జెక్టుల వారీగా జవాబుపత్రాల మూల్యాంకనం క్లిష్టంగా మారిందన్నారు. ముఖ్యంగా సైన్స్ అండ్ టెక్నాలజీ వంటి పేపర్లకు ప్రొఫెసర్ల కొరతతోపాటు, మార్కుల కేటాయింపులో ప్రొఫెసర్లలో సారూప్యత కనిపించడం లేదన్నారు. రెండు సార్లు వాల్యుయేషన్ తర్వాత కూడా 15 శాతం పేపర్లు మూడో సారి వాల్యుయేషన్‌కు వస్తున్నాయి. అందువల్లనే గ్రూప్-1 మెయిన్స్ పేపర్లలో కొన్నింటిని ఆబ్జెక్టివ్ విధానంలో నిర్వహిస్తే ఎలా ఉంటుందనే దానిపై ఆలోచన చేస్తున్నామన్నారు. 50 శాతం మార్కులకు డిస్క్రిప్టివ్ విధానం, మిగిలిన 50 శాతం ప్రశ్నలను ఆబ్జెక్టివ్ విధానంలో ఇవ్వడంపై చర్చలు జరుగుతున్నాయన్నారు. యూపీఎస్సీ పేపర్ల మూల్యాంకణానికి జాతీయస్థాయిలో ప్రొఫెసర్లు అందుబాటులో ఉంటారని, రాష్ట్రాల్లో ఆ వెసులుబాటు లేదని అన్నారు. గ్రూప్ 1 మెయిన్స్ మార్పుచేర్పులపై అభ్యర్థులు, మేధావులతో చర్చించి రెండువారాల్లోగా అభిప్రాయాలు తెలియజేస్తామన్నారు. గ్రూప్-1 ప్రిలిమ్స్ ఒక పేపరుకే నిర్వహించే అవకాశం ఉందని, సిలబస్‌లో మార్పులు ఉండబోవని అన్నారు. కాగా అక్టోబరు నెలాఖరులో గ్రూప్-1 నోటిఫికేషన్ రానుంది. ప్రస్తుతం ప్రకటించిన గ్రూప్-2 పోస్టుల కంటే అదనంగా మరికొన్ని ఖాళీలను చేర్చనున్నట్లు ఏపీపీఎస్సీ ఛైర్మన్ గౌతం సవాంగ్ తెలిపారు.

దొండపర్తి-అక్కయ్యపాలెం రోడ్డు విస్తరణకు సిద్ధం

ఫౌంటెన్ పనులను, లైటింగు అకర్షనీయంగా తీర్చిదిద్దే పనులను వేగవంతం చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.

ఈ పర్యటనలో పర్యవేక్షక ఇంజనీర్ వినయ్ కుమార్, కార్యనిర్వాహక ఇంజనీర్ సుధాకర్, ఏసిపి రామకృష్ణ, ఉప కార్యనిర్వాహక ఇంజనీరు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వీలర్ క్యూఎస్‌ఆర్‌తో విజయవాడ రైల్వే స్టేషన్‌లో డైనింగ్ అనుభవాన్ని మెరుగుపరుస్తోన్న హల్దీరామ్స్ ఫుడ్స్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): భారతీయ చిరుతిళ్లు మరియు కలినరీ నైపుణ్యంలో ప్రసిద్ధి చెందిన హల్దీరామ్స్, విజయవాడ రైల్వే స్టేషన్‌లో తమ విప్లవాత్మక వీలర్ రెస్టారెంట్‌ను వైభవంగా ప్రారంభించినట్లు ప్రకటించింది. ఈ వినూత్న డైనింగ్ కాన్సెప్ట్, ఆంధ్రప్రదేశ్‌లో మొట్టమొదటి సారిగా అందుబాటులోకి వచ్చింది. ప్రయాణంలో ఉన్నప్పుడు యాత్రికులు చక్కటి భోజనాన్ని అనుభవించే విధానాన్ని పునర్నిర్వచించడం ఇది లక్ష్యంగా పెట్టుకుంది.

ఈ ప్రత్యేక వీలర్ రెస్టారెంట్ కోసం మనోహరమైన "ఇండియా కా స్వాద్" మెనును చక్కగా హల్దీరామ్స్ రూపొందించింది, ఇందులో సాంప్రదాయ రుచులతో పాటు సమకాలీన మలుపులతో కూడిన అద్భుతమైన ఫ్యూజన్ వంటకాలు ఉన్నాయి. రాజ్ కచోరి, చోళ భాతురా, పావ్ భాజీ, మసాలా దోస, చోలా కుల్చా శాండ్‌విచ్ మరియు మరిన్ని మెనులోని కొన్ని ముఖ్యాంశాలు. ప్రయాణికులు ఇప్పుడు తమ రైళ్ల కోసం వేచి ఉన్న సమయంలో ఈ రుచికరమైన వంటకాలను ఆస్వాదించవచ్చు లేదా చిరస్మరణీయమైన భోజన అనుభవాన్ని ఆస్వాదించవచ్చు. వారు తమ ఆర్డర్‌లను పొందడానికి IRCTC కౌంటరింగ్, స్విగ్గి మరియు జొమాటో వంటి ఆన్‌లైన్ అగ్రిగేటర్ల ద్వారా కూడా తమ స్థానం నుంచి ఆర్డర్ చేయవచ్చు.

"ఈ వినూత్న డైనింగ్ కాన్సెప్టును విజయవాడ రైల్వే స్టేషన్‌కు పరిచయం చేయడం పట్ల మేము చాలా ఆనందంగా ఉన్నాము. రైల్వే ప్రయాణికుల భోజన అనుభవాన్ని మెరుగుపరచడం మరియు విలాసవంతమైన వాతావరణంలో మా రుచికరమైన ఫ్యూజన్ వంటకాలను ఆస్వాదించడానికి వారికి ప్రత్యేకమైన అవకాశాన్ని అందించడం మా లక్ష్యం" అని నాగ్‌పూర్‌లోని హల్దీరామ్స్ ఫుడ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ నీరజ్ అగర్వాల్ అన్నారు.

విశాఖ సమాచారమ్

గురువారం 21-09-2023

సద్గుణాల సమ్మేళనమే మతం

అయిదుగురు ఆధ్యాత్మికవేత్తలకు ఒక వివాదం వచ్చింది. ఎవరికి వాళ్లు తమ మతమే మంచిదని వాదించుకుంటున్నారు. ఎంతకూ వాళ్ల తగాదా తీరడంలేదు. 'ఎవరైనా గొప్ప జ్ఞాని వద్దకు వెళ్లి, మన వాదాలు వివరించి, ఏ మతం గొప్పదో తేల్చిచెప్పమని అడుగుదాం!' అని నిర్ణయించుకున్నారు. అలాంటి గొప్ప జ్ఞాని ఎవరా అని వెతికి, అక్కడకు చేరుకున్నారు. ఒక్కొక్కరే తన మతంలోని విశిష్టతను, తాము పూజించే దేవుడి స్వరూపాన్నీ, స్వభావాన్నీ వర్ణించి చెప్పి, తుదకు ఇతర మతాలపై తమ ద్వేషాన్ని కూడా వెళ్లగక్కారు. 'ఇతర మతాలు పనికి మాలినవి కాబట్టి అందరూ తమ మతాన్ని అనుసరిస్తేనే ద్కైవసన్నిధికి చేరగలరు' అని స్పష్టం చేశారు.

అక్కడ మౌనంగా కూర్చుని ఉన్న మహాత్ముడు తుదకు నోరు విప్పి కదిపాడు. 'దేవుడి దృష్టిలో అందరూ సమానులే! ఆయనకు రాగద్వేషాలుండవు. పక్షపాత బుద్ధి ఉండదు. ఆయన శాంతిస్వరూపుడు, కరుణామయుడు, పవిత్రుడు, శుభంకరుడు- అని మీరందరూ స్తుతిస్తూ ఉంటారు. కానీ, మీ హృదయాల్లో మాత్రం పక్షపాత బుద్ధి, రాగద్వేషాలూ నెలకొని ఉన్నాయి. మీ మాటల్లో అసహనం తాండవిస్తూ ఉంది. సర్వ సద్గుణ సముపేతుడైన సర్వేశ్వరుడి చెంతకు చేరుకోవాలంటే, ముందుగా ఈ దుర్గుణాలను మీరు విడిచిపెట్టాలి. మీలో సహిష్ణత అనే సద్గుణం ఉండాలి. మీరు ప్రేమమూర్తులు కావాలి. శాంతస్వభావులే భగవంతుడి సన్నిధికి చేరుకోగలుగుతారు!'

మహాత్ముడి మాటలు విని ఆ అయిదుగురు మత తత్వవేత్తలూ సిగ్గుతో తలదించుకున్నారు. ఈ హితబోధ చేసిన మహాపురుషుడు బుద్ధభగవానుడు. బుద్ధుడి జీవితంలో మనకు నమ్మశక్యంగాని విషయాలేమీ ఉండవు. కానీ, సన్నివేశాలన్నీ అద్భుతమైనవే! కష్టమంటే ఏమిటో తెలియడానికి అవకాశంలేని రాజసౌధంలో పెరిగిన యువరాజు తుదకు సన్యాసిగా మారడం కంటే ఆశ్చర్యకర సన్నివేశం ఏముంటుంది?

కోరికలే దుఃఖానికి కారణం. అజ్ఞానంవల్ల కోరికలు కలుగుతాయి. అజ్ఞానాన్ని అంతంచేస్తే దుఃఖానికి స్థానం ఉండదు. ఈ ప్రపంచం అశాశ్వతం అని గ్రహిస్తే అజ్ఞానం తొలగిపోతుంది. సరైన వాక్కు, దృష్టి, క్రియ, జీవనం, ప్రయత్నం, మనసు, ధ్యానం అనే వాటివల్ల జ్ఞానం కలుగుతుంది. అహింస, దయ, భోగరాహిత్యం, ప్రేమ, సత్యం- ఈ నియమాలే మనిషి తనను తాను ఉద్ధరించుకోవడానికి తోడ్పడతాయి!

అందరికీ అర్థమయ్యే రీతిలో, ఆచరించడానికి వీల్కైన వాటిని ప్రవచించాడు బుద్ధుడు. ఆధ్యాత్మిక ప్రపంచంలోకి ఆయన అడుగుపెట్టగానే మత ధర్మాల తీరే మారిపోయింది. భిక్షాటనం చేసే ఒక భారతీయ సన్యాసి తన ప్రవచనాలతో ఆసియాఖండం మొత్తాన్ని ప్రభావితం చేశాడు. ఆయన వెలిగించిన జ్ఞానజ్యోతి రెండున్నర వేల సంవత్సరాల తరవాతా సర్వ ప్రపంచ మానవాళి శోకపు చీకట్లు చీల్చుకొని బయటపడటానికి కరదీపికగా వెలుగొందుతూనే ఉంది. నాటికీ నేటికీ ఏవైనా మహిమలు చూపగలవారినే ప్రజలు అధిక సంఖ్యలో అనుసరిస్తారు. మహిమలతోగాక, హిత వచనాలతో ప్రపంచ ప్రజల దృష్టిని ఆకర్షించి, వారిని సన్మార్గగాములల్ని చేసిన మహాతాత్ముడు గౌతమ బుద్ధుడు.

జీవహింస మానవత్వానికి మచ్చగా ఆయన భావించాడు. ఒక పక్షికి బాణపు దెబ్బ తగిలితే, దాన్ని తన ఒడిలో పెట్టుకొని, కన్నీటితో దాని రక్తాన్ని కడిగాడు. 'ఒక గొర్రెపిల్లను బలి ఇస్తే మోక్షం లభిస్తుందని నమ్మేట్లైతే, మనిషిన్కైన నన్ను బలి ఇస్తే మీరు సరాసరి స్వర్గానికే పోవచ్చు కదా!' అని సమాజంలోని మూఢవిశ్వాసాలకు ముచ్చెమటలు పట్టించాడు. మతం అంటే ప్రేమాదరాలతో, సచ్ఛీలతతో కూడిన ధర్మమార్గం అని బుద్ధుడు విశ్వసించాడు. ఎనభయ్యో ఏట తాను తుదిశ్వాస విడిచే వరకు, సామాన్య ప్రజలకు అర్థమయ్యే భాషలో, సమాజ గమనాన్ని సచ్ఛీలవ్యాప్తి మరలించడానికే ప్రయత్నించాడు. 'ఎవరి మోక్షాన్ని వాళ్లే సంపాదించుకోవాలి. ఎవరో వచ్చి సాయంచేస్తే వచ్చేది కాదు అది!' అనే మహత్తర సందేశాన్ని మానవజాతికి ప్రసాదించాడు.

'బుద్ధుడు' అనే పదం అనంత జ్ఞానానికి సంకేతం. 'నేను గౌతముణ్ణి. సాధనవల్ల బుద్ధుణ్ణి కాగలిగాను! మీరూ సాధనచేస్తే బుద్ధులుగా మారగలరు' అని ఆత్మవిశ్వాసాన్ని మనందరికీ కలగజేసిన మహామహితాత్ముడు బుద్ధ భగవానుడు.

ఈస్ట్ కోస్ట్ రైల్వే
టెండరు ప్రకటన నెం. WAT-TRS-OT-11-2023-24
పని పేరు మరియు ప్రదేశం: ఎలక్ట్రిక్ లోకోషెడ్/ విశాఖపట్నం వద్ద WAG9H ఎలక్ట్రిక్ లోకో మోటివ్‌లు కొరకు కన్వర్టర్ల్ బ్రేక్ బర్నింగ్‌నకు TBU/PBU యొక్క కన్వర్టర్ల్/మోడిఫికేషన్.
టెండరు విలువ:₹ 93,43,669.92,
బయానా: ₹1,86,900/-, పని పూర్తి చేయు కాలం: ఒక సంవత్సరం (12 నెలలు).
టెండరు ముగింపు తేదీ మరియు సమయం: 05.10.2023:ని 1500 గంటలకు.
పూర్తి వివరములు & టెండరు డాక్యుమెంట్లు లభించు వెబ్సైట్: http://www.ireps.gov.in.
సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీరు (TRS)
PR-593/O/23-24 విశాఖపట్నం

గజమాలతో వాసుపల్లికి సన్మానం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఎమ్మెల్యే వాసుపల్లి వైసీపీ పార్టీ లో చేరి మూడు సంవత్సరాలు పూర్తి చేసి నాల్గవ సంవత్సరంలో అడుగిడిన సందర్భంగా మన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల ప్రకారం వైస్సార్సీపీ ఉత్తరాంధ్ర కో ఆర్డినేటర్ వై.వి. సుబ్బారెడ్డి సారథ్యంలో విశాఖ దక్షిణ నియోజకవర్గం శాసన సభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్ చొరవతో విశాఖ దక్షిణ నియోజకవర్గం పరిధిలో నాలుగు క్లస్టర్స్‌లో మండల ప్రెసిడెంట్స్ గా పదవులు వచ్చిన కారణంగా ఎమ్మెల్యే గారిని ఘనంగా శాలువాతో సన్మానించి, ఘజమాలతో సన్మానించి స్వీట్స్ పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా మండల ప్రెసిడెంట్స్ మాట్లాడుతూ తమవంతు భాద్యతగా వైస్సార్సీపీ పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేసి రాబోయే 2024ఎలక్షన్స్ లో జగన్ గారిని గెలిపించి మరల సీఎం గా చేస్తామని దక్షిణ నియోజకవర్గం లో ఎమ్మెల్యేగా వాసుపల్లిని అత్యధిక మెజారిటీ గెలిపిస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు జీవీఎంసీ కార్పొరేటర్లు, వార్డ్ ప్రెసిడెంట్స్, మండల ప్రెసిడెంట్స్, క్లస్టర్ ఇంచార్జు, స్టేట్ డైరెక్టర్స్, స్టేట్ & జిల్లా సీనియర్ నాయకులు, సచివాలయం కన్వీనర్స్, గృహకారదులు తదితరులు పాల్గొన్నారు.

స్వర్గీయ అక్కినేని నాగేశ్వరరావు శతజయంతి వేడుకలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): సినీ నటుడు స్వర్గీయ అక్కినేని నాగేశ్వరరావు గారు శతజయంతి వేడుకలను శ్రీ స్వామి వివేకానంద అనాథాశ్రమంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైసీపీ జిల్లా అధ్యక్షులు కోలా గురువులు విచ్చేసి ముందుగా నాగేశ్వరావు చిత్రపటానికి పూలమాల వేశారు. నాగేశ్వరరావు గారి పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి, అనంతరం వివేకానంద వృద్ధాశ్రమంలో గల వృద్ధులకు దుప్పట్లను వండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కోలా గురువులు గారు మాట్లాడుతూ, ఈ కార్యక్రమం వివేకానంద సంస్థలో నిర్వహించడం అభినందనీయమని, ఎందుకంటే వృద్ధాశ్రమంలోని వృద్ధులను సంరక్షిస్తూ ఎన్నో అన్నదాన కార్యక్రమాలు గొప్ప గొప్ప సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న వివేకానంద సంస్థ అంటే తమకు అభిమానమని, సంస్థలో తాను ఒక సభ్యుడుగా సేవలు చేసే అవకాశం రావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అక్కినేని నాగేశ్వరావు గారి అభిమాన బృందం వారు పాల్గొన్నారు.

చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ తెలుగుదేశం నేతల వినూత్న నిరసన

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): తెలుగుదేశం పార్టీ అధినేత జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా బుధవారం ఉదయం పార్లమెంట్ అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వరరావు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ పార్లమెంటు కార్యాలయం నుండి అర్ధ నగ్నంతో కళ్ళకు గంతులు కట్టుకొని ఊరేగింపుగా రింగ్ రోడ్డు ఎన్టీఆర్ మార్కెట్ యార్డ్ లో గాంధీ విగ్రహం వద్ద చంద్రబాబుతో నేను అనే స్లే కార్డులను ప్రదర్శిస్తూ జగన్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మాదంశెట్టి నీలబాబు బొలిశెట్టి శ్రీనివాసరావు నడిపెల్లి గణేశ్ సూరే సతీష్ కొట్సి రామకృష్ణ బోడి వెంకట్రావు మల్ల గణేష్ కుప్పెల జగన్ అండిబోయిన శేషు ఎర్రంశెట్టి వెంకటి విల్లూరి రమణబాబు చదరం శివ మల్ల శివన్నారాయణ కొణతాల బాల సాలాపు నాయుడు దూలం ప్రసాదు జామిరాజు సూరిశెట్టి బల్లమ్మ మల్ల జగదీష్ విల్లూరి సత్తిబాబు మారిశెట్టి శంకర్రావు వానపల్లి కోటేశ్వరరావు బర్రికాన శ్రీనివాసరావు చెక్కల శీను కొమ్మిన్ని నారాయణ గుర్రాల వాసు షేక్ రియాజ్ పాలిమేర నాయుడు షేక్ ఖాదర్ వలీ బుద్ధ భువనేశ్వరరావు పెట్ల సత్యనారాయణ బిశెట్టి హేమ కూరకుల భారతి వేదుల సూర్యప్రభ కొట్సి ఉమా యలమంచిలి బంగారు రాజు పెంటకోట శివరావు కాండ్రేగుల రవీంద్ర కర్రి కృష్ణ కాండ్రేగుల సత్యనారాయణ బుద్ధ శ్రీనివాసరావు పెంటకోట చంద్ర బుద్ధ విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి విజయం సాధించేలా కృషిచేయాలి

యలమంచిలి, (విశాఖ సమాచారమ్): జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి యలమంచిలి నియోజకవర్గ ఇన్చార్జి సుందరపు విజయకుమార్ నాయకత్వంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ పార్లమెంటు సభ్యులు మాజీ ఎమ్మెల్యే ,మాజీ శాసన మండలి సభ్యులైన పప్పల చలపతిరావును రాంబిల్లి మండలం దిమిలి గ్రామంలో గల ఆయన నివాసంలో బుధవారం నాడు మర్యాదపూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ ఇకపై ఇరు పార్టీల ఆధ్వర్యంలో నియోజకవర్గములో ఐక్యంగా ఈ నిరంకుశ ప్రభుత్వంపై ప్రజా ఉద్యమాలు చేసి యలమంచిలి నియోజకవర్గంలో జనసేన తెదేపా ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి విజయం సాధించేలాగా కృషి చేయాలని నిర్ణయించుకున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని అక్రమంగా అరెస్ట్ చేసి జైల్లో పెట్టి బెయిల్ రాకుండా అనేక ఇబ్బందులుకు గురిచేస్తూ, జనసేన అధినేత పవన్ కల్యాణ్ ని కూడా ప్రజా సమస్యలు తెలుసుకోకుండా అనేక ఇబ్బందులు పెడుతుండటంతో రాష్ట్రంలో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ ప్రతిపక్ష పార్టీల ఓటు చీలకుండా ఐక్యంగా పోరాడి ప్రస్తుత ప్రభుత్వానికి చరమగీతం పాడి 2024 లో ప్రజా ప్రభుత్వాన్ని స్థాపించాలనే లక్ష్యంతో తెలుగుదేశం,జనసేన, బిజెపిలతో పాటుగా ఇతర పార్టీలతో కలిసి 2024లో పోటీ చేస్తామని రాజమండ్రి లో ఇప్పటికే తెలియజేశారన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు జనపరెడ్డి శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ కరెడ్ల సూర్యప్రకాష్, మహిళా నాయకురాలు మోటూరు శ్రీవేణి, రాంబిల్లి మండల జనసేన పార్టీ అధ్యక్షులు పప్పల నూకన్నదొర, అచ్చుతాపురం మండలం జనసేన పార్టీ అధ్యక్షులు బైలపూడి శ్రీ రామదాసు ఎలమంచిలి రూరల్ పార్టీ అధ్యక్షులు లాలం సోమునాయుడు, యలమంచిలి టౌన్ అధ్యక్షులు బొద్దపు శ్రీనివాసరావు ,మునగపాక మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు టెక్కలి పరశురాం ,కాళ్ళ చంద్రమోహన్ తదితర నాయకులు పాల్గొన్నారు.

ఎస్.కోటలో మండలస్థాయి జగనన్నకు చెబుదాం కార్యక్రమం

విజయనగరం: జగనన్నకు చెబుదాం ప్రజా వినతుల కార్యక్రమాన్ని మండల స్థాయికి విస్తరించే చర్యలో భాగంగా జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమం తొలిసారిగా శృంగవరపుకోట మండల కేంద్రంలో బుధవారం నిర్వహించారు. మండలపరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ వర్గాల ప్రజల నుంచి 52 వినతులు స్వీకరించారు. జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, ఆర్.డి.ఓ. ఎం.వి.సూర్యకళ, జిల్లాపరిషత్ సి.ఇ.ఓ. రాజ్‌కుమార్, మండల ప్రత్యేకాధికారి సుందరన దొర తదితరులు పాల్గొని ప్రజల సమస్యలను సావధానంగా ఆలకించి వారి సమస్యలపై సంబంధిత శాఖల అధికారులకు తగిన పరిష్కారం నిమిత్తం ఆదేశాలు జారీచేశారు. మండల స్థాయి వినతుల స్వీకార కార్యక్రమంలో రెవిన్యూశాఖకు సంబంధించి 24, గృహనిర్మాణంకు సంబంధించి 13, సాంఘిక సంక్షేమశాఖకు 5, వైద్య ఆరోగ్యశాఖకు 4, పంచాయతీరాజ్‌కు 3, డి.ఆర్.డి.ఏ.కు2, పంచాయతీరాజ్ గ్రామీణా భివృద్ధి శాఖకు 3 వినతులు అందాయి.

ఇకపై ప్రతి బుధ, శుక్రవారాల్లో మండలస్థాయిలో జగనన్నకు చెబుదాం వినతుల స్వీకరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ శ్రీమతి నాగలక్ష్మి చెప్పారు. జిల్లా అధికారులంతా ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రజావినతులను స్వీకరిస్తారని పేర్కొన్నారు. మే 9వ తేదీన ఈ కార్యక్రమాన్ని చేపట్టిన నాటి నుంచి శృంగవరపుకోట మండలంలో 315 వినతులు జగనన్నకు చెబుదాంలో వచ్చాయని, ఈ సమస్యల పరిష్కారంపై 109 మంది అర్జీదారులను ఫోన్‌లో సంప్రదించగా 63 మంది నుంచి అసంతృప్తి వ్యక్తమయ్యిందని, 46 మంది సంతృప్తి వ్యక్తంచేశారని తెలిపారు. జగనన్నకు చెబుదాంలో వచ్చిన వినతుల్లో మూడో వంతు రెవిన్యూకు సంబంధించినవే వుంటున్నాయని చెప్పారు. ప్రస్తుతం జరుగుతున్న భూసమగ్ర సర్వే ద్వారా చాలా సమస్యలను పరిష్కరించవచ్చన్నారు. భూ ఆక్రమణలు, ఆర్.ఓ.ఆర్., పట్టాదారు పాస్ పుస్తకాల్లో తప్పుల గురించే అధికంగా రెవిన్యూ వినతులు వస్తున్నాయని చెప్పారు. పంచాయతీరాజ్ సంస్థలు, గృహనిర్మాణం, విద్యుత్ సరఫరాకు సంబంధించిన అంశాలపై కూడా అధికంగా వినతులు వస్తున్నాయని చెప్పారు. పంచాయతీల్లో డ్రైనేజీల నిర్వహణ, వీధిలైట్లు, పారిశుద్ధ్య నిర్వహణ, చెత్త సేకరణ వంటి అంశాలపై దృష్టిసారించి ఆయా సమస్యలను పరిష్కరించినట్లయితే ఎన్నో వినతులు తగ్గించవచ్చన్నారు. దీనిపై క్షేత్రస్థాయి సిబ్బంది దృష్టి పెట్టాలన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రి నిర్వహణపై సంతృప్తి

ఎస్.కోటలో పర్యటించిన జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. జనరల్ వార్డు, ప్రసూతి వార్డు, మహిళా, పిల్లలు, ఆరోగ్యశ్రీ వార్డులను సందర్శించి రోగులకు అందిస్తున్న వైద్య చికిత్సలు, ఆసుపత్రిలో వున్న సదుపాయాలు, భోజనం, మరుగుదొడ్ల నిర్వహణ తదితర అంశాలపై ఆరా తీశారు. ఆసుపత్రిలో చికిత్సు పొందుతున్న రోగులతో మాట్లాడి ఏవిధంగా వైద్యం అందుతున్నదీ తెలుసుకున్నారు. ఆసుపత్రిలో సౌకర్యాలు బాగున్నాయని, వైద్యులు సరిగా స్పందిస్తున్నారని పలువురు రోగులు కలెక్టరుకు వివరించారు. ఆసుపత్రిలో పరిశుభ్ర వాతావరణం వుందని రోగులు, వారి సహాయకులు కలెక్టరుకు తెలిపారు. పసిబిడ్డలకు టీకాలు సకాలంలో వేయించాలని కలెక్టర్ తల్లులకు సూచించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు ముఖ్యంగా ప్రసూతి సంబంధ, పిల్లలకు సంబంధించిన వైద్య సేవలు మరింత విస్తృతం చేయాలని, తద్వారా మరింతగా ప్రజల విశ్వాసం పొందాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.సీలకు సూచించారు. ప్రస్తుతం రోజుకు 80 నుంచి 90 మంది ఇన్ పేషెంట్లు చేరుతున్నారని, దీనిని మరింత పెంచే దిశగా చర్యలు చేపట్టాలని సూచించారు.

చేయూత మహిళా మార్టుకు ప్రశంసలు

ఎస్.కోట మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చేయూత మహిళా మార్టును జిల్లా కలెక్టర్ శ్రీమతి ఎస్.నాగలక్ష్మి, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ సందర్శించారు. మార్టు నిర్వహణపై ఏపిడి సావిత్రి, మండల సమాఖ్య ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. ఆరు నెలలక్రితం గరివిడి, ఎస్.కోటల్లో రెండు మహిళా మార్టులను ప్రారంభించామని, ఇక్కడ మార్టుపై రూ.40 లక్షలు పెట్టుబడి పెట్టారని, ఆరు నెలల కాలంలో రూ.1.30 కోట్లు విక్రయాలు జరిపారని, అన్ని ఖర్చులు పోను నెలకు రూ.3 లక్షల వరకు నెలకు నికరలాభం వస్తుందని వారు జిల్లా కలెక్టర్‌కు వివరించారు. దీనిపై కలెక్టర్ సమాఖ్య సభ్యులను ప్రశంసిస్తూ ఈ మార్టు నిర్వహణను మరింత పారదర్శకంగా చేపడుతూ సమాఖ్యలోని సభ్యులకు ఎప్పటికప్పుడు అకౌంట్లను వివరించాలన్నారు. జిల్లాలోని ఇతర ప్రాంతాల మహిళలు వీటిని ఆదర్శంగా తీసుకొని మరిన్ని మార్టులు ఏర్పాటు చేయాలని ఆకాంక్షించారు. ఈ పర్యటనలో ఆర్.డి.ఓ. సూర్యకళ తదితరులు పాల్గొన్నారు.

మీరు క్యాన్సర్ బారిన పడకుండా లైఫ్ స్టైల్లో ఈ మార్పులు చేసుకోండి!

క్యాన్సర్ ఒక ప్రాణాంతక వ్యాధి. ఇది అసాధారణ కణాల అనియంత్రిత పెరుగుదల ద్వారా వర్గీకరించబడుతుంది. క్యాన్సర్ అనేది ప్రపంచవ్యాప్తంగా ఒక ప్రమాదకరమైన వ్యాధి. రోజురోజుకు క్యాన్సర్ బారిన పడుతున్న వారి సంఖ్య, మరణిస్తున్న వారి సంఖ్య పెరుగుతోంది. ప్రపంచవ్యాప్తంగా మరణాలకు ప్రధాన కారణం క్యాన్సర్ అని అనేక గణాంకాలు చెబుతున్నాయి.

క్యాన్సర్‌ను ప్రాథమిక దశలో గుర్తిస్తే నయం అయ్యే అవకాశాలు ఉన్నాయి. అయినప్పటికీ, క్యాన్సర్ కణాలు మీ శరీరం అంతటా వ్యాపిస్తే మరణానికి కారణమవుతాయి. వ్యక్తులు మరియు కుటుంబాలు రెండింటిపై వినాశకరమైన ప్రభావాన్ని చూపే క్యాన్సర్ గురించి ప్రజలలో అవగాహన ఉండాలి.

మన లైఫ్ స్టైల్ అలవాట్లు శరీర కణాలను ప్రభావితం చేస్తాయి. దీంతో క్యాన్సర్ బారిన పడే అవకాశం ఉందని చాలా అధ్యయనాలు చెబుతున్నాయి. ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం మరియు నిద్ర విధానాలను అనుసరించడం వంటి జీవనశైలి మార్పులు క్యాన్సర్‌ను అభివృద్ధి చేసే ప్రమాదాన్ని గణనీయంగా తగ్గిస్తాయి. క్యాన్సర్‌ను నివారించడానికి అత్యంత ముఖ్యమైన జీవనశైలి మార్పులలో ఒకటి పొగాకు వంటి వ్యసనపరుడైన పదార్థాలను వదిలివేయడం. ఊపిరితిత్తుల క్యాన్సర్‌కు ధూమపానం ప్రధాన కారణం. ఇది మూత్రాశయం, మూత్రపిండాలు మరియు గొంతు క్యాన్సర్‌తో సహా అనేక రకాల క్యాన్సర్‌లకు కూడా కారణం కావచ్చు.

రోగనిరోధక శక్తి: క్యాన్సర్‌కు ఖచ్చితమైన కారణం ఇంకా తెలియరాలేదు. కానీ తక్కువ రోగనిరోధక శక్తి క్యాన్సర్ కణాలు లేదా కణితుల అభివృద్ధికి దారితీస్తుంది. ఒక వ్యక్తి యొక్క రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నప్పుడు, వైరల్ కణాలు శరీరంలోకి ప్రవేశించి అనేక ఇన్ఫెక్షన్లకు కారణమవుతాయి. ఆరోగ్యకరమైన రోగనిరోధక వ్యవస్థకు ఆరోగ్యకరమైన జీవనశైలి అవసరం. ఇది క్యాన్సర్ అవకాశాలను గణనీయంగా తగ్గిస్తుంది.

ఆరోగ్యకరమైన బరువును నిర్వహించండి: ప్రతి వ్యక్తి ఆహారం మరియు వ్యాయామం ద్వారా ఆరోగ్యకరమైన బరువును కాపాడుకోవాలి. ఎందుకంటే, ఇది మంచి రోగనిరోధక శక్తిని కలిగిస్తుంది. సాధారణంగా, ప్రజలు ఊబకాయాన్ని తీవ్రమైన వ్యాధిగా పరిగణించరు. కానీ రొమ్ము, పెద్దప్రేగు మరియు ప్యాంక్రియాటిక్ క్యాన్సర్ వంటి అనేక రకాల క్యాన్సర్‌లకు ఇది ప్రమాద కారకాన్ని గణనీయంగా పెంచుతుందని ఒక అధ్యయనం సూచిస్తుంది. అలాగే, ఇది మధుమేహం, రక్తపోటు మరియు కొలెస్ట్రాల్ వంటి ప్రమాదకరమైన పరిస్థితులను కలిగిస్తుంది.

ఆరోగ్యకరమైన ఆహారం: పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు మరియు లీన్ ప్రోటీన్లతో కూడిన ఆరోగ్యకరమైన ఆహారం బరువు నిర్వహణ మరియు క్యాన్సర్ నివారణకు సహాయపడుతుంది. ఈ ఆహారాలలో పోషకాలు మరియు యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి క్యాన్సర్ కారక పదార్థాల నుండి శరీరాన్ని రక్షిస్తాయి. ఆల్కహాల్ వినియోగాన్ని తగ్గించడం లేదా పూర్తిగా నివారించడం కూడా క్యాన్సర్‌ను నిరోధించడంలో సహాయపడుతుంది. అలాగే, ఆరోగ్యకరమైన ఆహారాన్ని తినడం మర్చిపోవద్దు.

పరేకలు మరియు స్క్రీనింగ్ రొటీన్: ఈ మార్పులతో పాటు, రెగ్యులర్ క్యాన్సర్ స్క్రీనింగ్‌లు, లైంగికంగా సంక్రమించే కొన్ని ఇన్‌ఫెక్షన్‌లకు వ్యతిరేకంగా టీకాలు వేయడం మరియు సాధారణ శారీరక శ్రమ కూడా క్యాన్సర్ నివారణకు ముఖ్యమైనవి. ఈ మార్పులు క్యాన్సర్ నివారణకు హామీ ఇవ్వలేనప్పటికీ, అవి కొన్ని రకాల క్యాన్సర్‌లను అభివృద్ధి చేసే ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించగలవు. ఈ ఆరోగ్యకరమైన అలవాట్లను అవలంబించడం ద్వారా, వ్యక్తులు వారి ఆరోగ్యాన్ని నియంత్రించవచ్చు మరియు క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించవచ్చు.

మెంతులని ఇలా తీసుకుంటే బాడీలో కొలెస్ట్రాల్ తగ్గుతుంది

ఆరోగ్యంగా ఉండాలంటే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ఇందులో మన ఇంట్లో ఉండే ఎన్నో పదార్థాలే చాలా ఆరోగ్య ప్రయోజనాలని ఇస్తాయి. అందులో మెంతులు కూడా ఉన్నాయి. మెంతులని కూరలు, పచ్చళ్ళలో వాడతారు. అంతేకాదు, జుట్టుకి మంచి పోషణని అందించడంలో కూడా మెంతులు ముందుంటాయి. మెంతులు చేదుగా ఉన్నప్పటికీ ఇందులో పోషకాలు, మినరల్స్ శరీరానికి ఎంతో అవసరం. మెంతుల్లో ఫైబర్, ఐరన్, మెగ్నీషియం, మాంగనీస్ వంటి ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. ఉదయాన్నే ఖాళీ కడుపుతో మెంతుల నీరు తాగడం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయి. అవేంటో చూద్దాం.

ఇన్‌ఫ్లమేషన్.. మెంతుల్లో ఎన్నో అణువులు ఉంటాయి. యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలను ఎక్కువగా కలిగి ఉంటాయి. ఇవి శరీరంలో ఇన్‌ఫ్లమేషన్‌ని తగ్గించడంలో సాయపడతాయి. కాబట్టి, గౌట్, ఆస్తమా వంటి సమస్యలతో బాధపడేవారు వీటిని తీసుకోవచ్చు. మెంతుల్లో ప్రోటీన్, ఫైబర్, విటమిన్ సి, నియాసిన్, పొటాషియం, బరన్, ఆల్కలాయిడ్స్ కలిగి ఉన్నాయి. అసిడిటీ ఉన్నవారు ప్రతిరోజూ ఉదయాన్నే నానబెట్టిన మెంతులు ఓ టీస్పూన్ తీసుకోవడం మంచిది.

జీర్ణక్రియ.. మెంతుల నీటిని తీసుకోవడం వల్ల జీర్ణ సమస్యలు దూరమవుతాయి. దీనిలోని పీచు పదార్థం అజీర్ణం, మలబద్ధకం, వాతాన్ని నయం చేస్తుంది. ఇది ఆహారం నుండి పోషకాలను బాడీ గ్రహిస్తుంది.

మగర్.. మగర్ ఉన్నవారికి మెంతులు ఓ గొప్ప ఔషధమని చెప్పొచ్చు. మెంతుల్లో రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించి కంట్రోల్ చేసే సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయి. రోజు ఉదయాన్నే ఖాళీ కడుపుతో మెంతుల నీరు తీసుకుంటే రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. దీని వల్ల మధుమేహం ఉన్నవారు ఈ నీటిని తాగడం మంచిది. మరీ ముఖ్యంగా నానబెట్టి ఆ నీటిని తాగితే మంచిది.

కొలెస్ట్రాల్ తగ్గడం.. అదే విధంగా, మెంతులను ఫుడ్‌లో చేర్చడం వల్ల శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ని కరిగిపోతుంది. ముఖ్యంగా రక్తనాళాల్లో పేరుకుపోయిన కొవ్వుని తగ్గించి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. దీని వల్ల కార్డియా వాస్కులర్ వంటి వ్యాధులను దూరం చేయడంలో హెల్ప్ చేస్తుంది.

ఇమ్యూనిటీ.. మెంతుల్లో యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. వీటిని ఆహారంలో చేర్చుకోవడం వల్ల ఇమ్యూనిటీ పెరుగుతుంది. ఇమ్యూనిటీ బలపరుస్తుంది. శరీరాన్ని ఇన్ఫెక్షన్ల నుండి రక్షిస్తుంది. మెంతులు వాడడం వల్ల చర్మంతో పాటు జుట్టుకి కూడా మేలు చేస్తాయి.

కూల్ డ్రింక్స్ ఎక్కువగా తాగుతున్నారా..?

చిన్నపిల్లల నుంచి పెద్దల వరకు కూల్ డ్రింక్స్ చాలా ఇష్టంగా తింటూ ఉంటారు. దప్పిక తీరుతుందని చల్లగా ఉండే పానీయాన్ని గడ గడ తాగేస్తుంటారు. ఇంటికి అతిథులు వచ్చినా, మనం టూర్లకు వెళ్లినా.. కూల్ డ్రింక్ కచ్చితంగా ఉండాలి. అయితే.. కూల్ డ్రింక్స్‌లో చక్కెర ఎక్కువగా ఉంటుంది తప్ప ఎలాంటి పోషకాలు ఉండవు. ఈ పానీయాలు కేవలం బరువు పెంచుతాయి తప్ప... ఎలాంటి ప్రయోజనాలు ఉండవు అని హార్వర్డ్ స్కూల్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ చేసిన అధ్యయనంలో తేలింది. మితిమీరి కూల్ డ్రింక్స్ తాగే పురుషులకు గుండె జబ్బు వచ్చే ప్రమాదం 20 శాతం వరకు పెరుగుతుంది. శీతల పానీయాలు తాగే పిల్లలు ఏటా 3 - 5 కిలోల బరువు పెరుగుతున్నట్టు పరిశోధకులు చెబుతున్నారు. ఈ పానీయాలలోని యాసిడ్స్ దంతాల ఎనామిల్‌కు హాని కలిగిస్తాయి, ఇది దంత సమస్యలను కలిగిస్తుంది. ఇంకా, వాటిలోని కెఫెన్ నిద్రలేమికి దారితీస్తుంది. కార్బోనేటేడ్ కూల్ డ్రింక్స్‌కు దూరంగా ఉండాలని ప్రముఖ పోషకాహార నిపుణురాలు లవ్‌నీత్ బాత్రా సూచించారు. వీటిలోని ఫాస్ఫోరిక్ యాసిడ్ (%3ఫూ%4) ఎముకలు, శరీరంలోని ఇతర భాగాల నుంచి కాల్షియంను లీచ్ చేస్తుంది, ఇది కాల్షియం లోపానికి దారి తీస్తుంది. దీన్నే హైపోకాల్సిమియా అని పిలుస్తారు.

ఎముకల ఆరోగ్యానికి హాని చేసే పోషకాలు గురించి పోషకాహార నిపుణురాలు లవ్‌నీత్ బాత్రా ఇన్‌స్టాగ్రామ్ పేజ్‌లో షేర్ చేసుకున్నారు.

మెగ్నీషియం.. మెగ్నీషియం ఎముకల నిర్మాణంలో భాగం అవుతుంది, ఇది ఎముకలను బలోపేతం చేయడానికి కీలక పాత్ర పోషిస్తుంది.

పొటాషియం.. ఇది మూత్రపిండాలలో కాల్షియం ఆరోగ్యకరమైన సంతులనాన్ని నిర్వహించడానికి సహాయపడుతుంది, ఇది ఎముకలు నష్టం నుంచి రక్షిస్తుంది, శరీరంలో యాసిడ్-బేస్ స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది.

విటమిన్ సి.. పండ్లు కూరగాయల్లో సమృద్ధిగా లభించే విటమిన్ సి.. శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. ఇది శరీరంలో ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తుంది, ఎముకలు విరిగిపోకుండా కాపాడుతుంది.

ఫాస్పరస్.. ఎముకల పెరుగదలకు ఫాస్పరస్ ముఖ్యమైనది, ఎముకల అభివృద్ధికి తగినంత ఫాస్పరస్ తీసుకోవడం చాలా ముఖ్యం. తక్కువ సీరం ఫాస్ఫేట్ స్థాయిలు పోషకాహార లోపాన్ని సూచిస్తాయి, ఇది ఎముకల పగుళ్లు, బోలు ఎముకల ప్రమాదాన్ని పెంచుతుంది.

విటమిన్ కె.. ఆకు కూరలలో ఉండే విటమిన్ కె కార్బాక్సిలేషన్ అనే ప్రక్రియ ద్వారా ఎముకల ఆరోగ్యాన్ని రక్షిస్తుంది. ఇది ఎముక ప్రోటీన్‌లను సక్రియం చేయడంలో కీలక పాత్ర పోషిస్తుంది.

జింక్.. జింక్.. 200 కంటే ఎక్కువ ఎంజైమ్‌లలో కీలకమైన భాగం. కొల్లాజెన్ సంశ్లేషణ, ఎముక ఖనిజీకరణకు ఇది అవసరం.

విటమిన్ బి12.. డిఎన్ఎ సంశ్లేషణకు విటమిన్ బి12 అవసరం. విటమిన్ బి12 ఎముకలను నిర్మించే ఆస్టియోబ్లాస్ట్‌ల కార్యకలాపాలను ప్రేరేపిస్తుంది. ఇది జీవక్రియ మార్గాలలో ఫోలేట్, విటమిన్ బి6 వంటి ఇతర బి విటమిన్లతో కూడా అనుసంధానమై ఉంటుంది.

ప్రొటీన్.. తగినంత ప్రోటీన్ తీసుకోవడం వల్ల కాల్షియం శోషణను మెరుగుపడుతుంది, ఇన్సులిన్ లాంటి గ్రోత్ ఫ్యాక్టర్ 1 స్రావాన్ని పెంచుతుంది, లీన్ బాడీ మాస్‌ను ప్రోత్సహించి ఎముక ఆరోగ్యాన్ని సానుకూలంగా ప్రభావితం చేస్తుంది.

ఆరోగ్యాన్ని దెబ్బతీసే కూల్ డ్రింక్స్‌కు బదులుగా పుచ్చకాయ, కర్బూజ పండ్లు, పండ్ల రసాలు తీసుకోవాలి. వీటిలోనూ చక్కెర లేకుండా తాగితే మరీ మంచిది. సార్థమైనంత వరకు మంచి నీటిని ఎక్కువగా తాగేందుకు ప్రయత్నించాలి.

మీ గుండెను పదికాలాల పాటు పదిలంగా ఉంచే ఆహారాలు

గత కొన్నేళ్లుగా చూస్తే ప్రపంచ వ్యాప్తంగా గుండె జబ్బుల భారిన పడే వారి సంఖ్య అధికమయ్యాయి. ఇక మన భారత దేశం విషయానికి వస్తే.. గుండె వ్యాధులతో గురయ్యే వారి సంఖ్య గణనీయంగా పెరుగుతూ వస్తున్నాయి. ఎందుకంటే మన దేశంలో ఎక్కువమంది నూనెలు వాడటం మరియు అనారోగ్యకర జీవన శైలి ఎక్కువగా అనుసరిస్తూ ఉంటారు. మీరు మీ గుండెను పదిలంగా ఉండాలి అనుకుంటే.. రోజు తినే ఆహారంలో ఒమేగా-3 ఫాటీ ఆసిడ్ ఉండేలా చూసుకోవాలి.

సహజమైన ఒమేగా 3 ఫ్యాటీ ఆసిడ్ ఆహారాలు

వాల్‌నట్స్: వాల్ నట్స్ వల్ల ఆరోగ్యానికి కలిగే ఉపయోగాల గురించి అందరికి తెలుసు. వాల్ నట్స్ లో ఒమేగా 3 ఫ్యాటీ ఆసిడ్ తో పాటు కాపర్, విటమిన్ 'E' మరియు మెగ్నీషియం వంటి ముఖ్యమైన పోషకాలు ఉంటాయి. కానీ వాల్ నట్స్ ప్రభావం వలన శరీరంలో వేడి పెరుగుతుంది. ఈ విషయాన్నీ దృష్టిలో పెట్టుకొని వేసవిలో వాల్ నట్స్‌ని ఎక్కువగా తినకూడదు.

సోయాబీన్: శాఖాహారులకు ప్రోటీన్ ఎక్కువగా అందించే ఆహారం సోయాబీన్. అంతేకాకుండా ఒమేగా-3 మరియు ఒమేగా-6 ఫాటీ ఆసిడ్ లు సోయాబీన్స్ లో పుష్కలంగా ఉంటాయి. వీటిని మన తినే డైట్‌లో క్రమంగా తప్పకుండా తినటం వలన శరీరానికి ఫోలేట్, మెగ్నీషియం,పొటాషియం మరియు ఫైబర్ వంటి పోషకాలు కూడా అందిస్తాయి.

అవిసెగింజలు: శరీరంలో చెడు కొలెస్ట్రాల్ ను తగ్గించి గుండెను పదికాలాల పాటు పచ్చగా ఉంచే ఒమేగా 3 ఫ్యాటీ ఆసిడ్స్ అవిసె గింజలు అధికంగా ఉంటాయి. అంతేకా కుండా వీటిలో మెగ్నీషియం, విటమిన్ C వంటి పోషకాలను కలిగి ఉంటాయి.

చేపలు: మాంసాహారులకు ఒమేగా 3 ఫ్యాటీ ఆసిడ్ లను కలిగి ఉండే గొప్ప గొప్ప మూలం చేపలు అనే చెప్పాలి. ఎక్కువగా సాల్మన్ ఫిష్ తిండే మంచిది. అంతేకాకుండా చేపల ద్వారా శరీరానికి మెగ్నీషియం, పొటాషియం, ప్రొటీన్లు, విటమిన్ B5 లభించడంతో పాటు గుండె ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది.

గుడ్లు: గుడ్డుని ముఖ్యంగా ప్రొటీన్ యొక్క మూలంగా పరిగణిస్తారు. కానీ ఎవరికీ తెలియని విషయం ఏంటంటే ఇందులో ఒమేగా 3 ఫ్యాటీ ఆసిడ్ కూడా పుష్కలంగా ఉంటుంది. కాపున రోజు అల్పాహార సమయంలో రెండు ఉడకబెట్టిన గుడ్లని ఖచ్చితంగా తింటే మీ గుండె ఆరోగ్యంగా ఉంటుంది.

కరివేపాకు, తిప్పతీగ, వేప.. ఈ మూడింటితో డయాబెటిస్ కు చెక్ పెట్టొచ్చు!

డయాబెటిస్ రోగులు ఈ 3 రకాల మొక్కలతో బ్లడ్ షుగర్ ని నియంత్రించుకోవచ్చు. డయాబెటిస్ రోగులు వారి ఆరోగ్య రక్షణకు ఎన్నో రకాల ఔషధాలతో పాటు.. ఇన్సులిన్ ఇంజక్షన్ ని కూడా తీసుకుంటారు. కానీ కొన్ని సహజమైన విధానాల ద్వారా డయాబెటిస్ ని నియంత్రించవచ్చు. డయాబెటిస్ సాధారణంగా చెడు ఆహారపు అలవాట్లు మరియు అనారోగ్యకర జీవన శైలి వల్ల సంభవిస్తుంది. కొందరిలో ఇది వ్యాధి జన్యుపరంగా కూడా సంభవిస్తుంది.

ఇప్పటి వరకు నిపుణులు డయాబెటిస్ కి సరైన చికిత్స ఇంతవరకు తెలుసుకోలేకపోయారు. ఆరోగ్యకరమైన జీవనశైలి మరియు డైట్ ని అనుసరించటం ద్వారా ఆరోగ్యాన్ని రక్షించుకోవచ్చు. కొన్ని రకాల మొక్కల సహాయంతో షుగర్ స్థాయిలను నియంత్రించవచ్చు. భారతదేశానికి చెందిన ప్రముఖ ఆరోగ్య నిపుణులు నిఖిల్ వాట్స్ శరీరంలో గ్లూకోస్ స్థాయిని నియంత్రించే ఆకుపచ్చ మొక్కల గురించి

కరివేపాకు.. సాధారణంగా కరివేపాకును దక్షిణ భారత వంటకాలలో ఉపయోగిస్తారు. వీటిలో విటమిన్లు, ఖనిజాలు, ఫైబర్ మరియు యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఈ కరివేపాకుతో టీని తయారు చేసుకొని తాగడం ద్వారా మధుమేహ రోగులకు ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయి.

తిప్పతీగ.. కరోనా వచ్చిన వారిలో తిప్పతీగలోని మూలికలు రోగనిరోధక శక్తిని పెంచడానికి ఉపయోగపడతాయి. కాకపోతే ఉదయాన్నే ఈ తిప్పతీగని తీసుకోవాలి. ఇది శరీరంలోని రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడంలో ఎంతగానో ఉపయోగపడుతుంది.

వేప.. వేపలోని ఎన్నో రకాల ఔషధ గుణాలు ఉన్నాయని మన అందరికి తెలుసు. దీని ఆకులు, పండ్లు, పువ్వులు, బెరడు మరియు కలపను ఎన్నో ఔషధ ప్రయోజనాల కోసం ఉపయోగిస్తారు. ఉదయాన్నే నిద్రలేచి దీని పచ్చి ఆకులను నమిలి తినడం ద్వారా గ్లూకోజ్ స్థాయి అదుపులో ఉంటుందని తెలుపుతున్నారు.

ఇలా చేశారంటే.. వారం రోజుల్లోనే సహజంగా మీ అధరాలకు గులాబీ రంగు

కొంతమందికి పెదవులపై నల్లని ట్యాన్ పేరుకుపోయి అందవిహీనంగా తయారవుతాయి. సాధారణ కారణాలు సూర్యరశ్మి, డీహైడ్రేషన్, ధూమపానం, స్పైసీ ఫుడ్ తినడం వంటి అలవాట్ల కారణంగా పెదాలు నల్లబడటానికి దారితీస్తాయి. జీవనశైలిలో కొద్దిపాటి మార్పు చేయడం వల్ల సహజంగా గులాబీ పెదాలను పొందవచ్చు. అదరాలు గులాబీ రంగు పొందాలంటే ఈ కింది హోం రెమెడీస్ ట్రై చేయండి.

షుగర్ స్క్రబ్: షుగర్ స్క్రబ్‌తో పెదాలను ఎక్స్‌ఫోలియేట్ చేయడం వల్ల డెడ్ స్కిన్ సెల్స్ తొలగిపోతాయి. చక్కెరలో తేనె చుక్కలు కొన్నింటిని వేసి షుగర్ స్క్రబ్ తయారు చేసుకోవాలి. దీనిని పెదాలకు స్క్రబ్‌గా అప్లై చేసి కొన్ని నిమిషాల పాటు వృత్తాకారంలో మసాజ్ చేయాలి. తర్వాత గోరువెచ్చని నీటితో కడిగేసుకోవాలి. షుగర్ స్క్రబ్‌లోని చక్కెర పెదవులపై మృత కణాలను సున్నితంగా ఎక్స్‌ఫోలియేట్ చేస్తాయి. తేనె పెదాలను తేమగా ఉంచి, పోషణ అందిస్తుంది.

లిప్ మాస్క్: లిప్ మాస్క్‌లు పెదాలను హైడ్రేట్‌గా ఉంచి పోషణను అందిస్తాయి. మార్కెట్లో ఎన్నో రకాల లిప్ మాస్క్‌లు అందుబాటులో ఉన్నాయి. తేనె, అలోవెరా జెల్, కొబ్బరి నూనెను కలిపి ఇంట్లోనే సహజ సిద్ధంగా తయారు చేసుకోవచ్చు. దీనిని పెదాలపై అప్లై చేసి 15-20 నిమిషాల తర్వాత గోరువెచ్చని నీటితో కడగాలి. లిప్ మాస్క్ పెదాలను మృదువుగా ఉంచడంలో సహాయపడుతుంది. ఇది వారానికి ఒకటి లేదా రెండుసార్లు ఉపయోగిస్తే మంచి ఫలితం ఉంటుంది.

SPF లిప్ బామ్: SPFతో లిప్ బామ్‌ను ఉపయోగించడం వల్ల పెదాలను సూర్యుడి హానికరమైన కిరణాల నుంచి రక్షించుకోవచ్చు. ఇది పెదాలను పొడిగా చేసి, రంగు మారడానికి కారణమవుతుంది. ప్రతి రోజూ పెదాలకు %ూశ్రీ% లిప్ బామ్ రాసుకోవడం మర్చిపోకూడదు.

తగినంత నీళ్లు తాగాలి.. పెదాలు మాత్రమే కాకుండా శరీరం కూడా ఆరోగ్యంగా ఉండాలంటే పుష్కలంగా నీరు తాగాలి. రోజుకు కనీసం ఎనిమిది గ్లాసుల నీళ్ల తాగాలి. తగినంత నీళ్లు తాగడం వల్ల పెదాలు ఎండిపోకుండా ఎల్లప్పుడూ తేమగా ఉంటాయి.

ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలి: పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు అధికంగా తీసుకోవాలి. వీటిల్లోని పోషకాలు పెదాలను తేమగా, ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. అలాగే అవసరమైన విటమిన్లు, ఖనిజాలు అధికంగా ఉండే ఆహారాలు కూడా తీసుకోవాలి.

తగినంత నిద్ర అవసరం: తగినంత నిద్ర లేకపోయినా పెదాల పగుళ్లు ఏర్పడి, పొడి బారిపోతుంటాయి. ప్రతి రోజు 7-8 గంటలు తప్పనిసరిగా నిద్రపోవడం అలవాటు చేసుకోవాలి.

ధూమపానం మానేయాలి: సిగరెట్ అలవాటు దూరం చేయడం వల్ల పెదాల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ధూమపానం చర్మంలో కొల్లాజెన్, ఎలాస్టిన్‌ను తగ్గిస్తుంది. ఫలితంగా పెదవులు పొడిబారతాయి.

వైద్యుడిని సంప్రదించాలి: పెదవులు విపరీతంగా పొడిగా ఉన్నా.. పగిలినట్లు లేదా రంగు మారినట్లు అనిపిస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించడం మర్చిపోకండి. అంతర్లేన వైద్య సమస్యల వల్ల కూడా పెదవులు రంగు మారడం సంభవించవచ్చు.

నేడు అసెంబ్లీకి హాజరుపై టీడీపీ నిర్ణయం ఇదే : లోకేష్

గురువారం ఏపీ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కాబోతున్నాయి. ఈ సమావేశాల్లో పలు కీలక బిల్లులు తెచ్చేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. అదే సమయంలో రాష్ట్రంలో చోటు చేసుకుంటున్న రాజకీయ పరిణామాలపై సభలో చర్చ జరగాలని ప్రభుత్వం కోరుకుంటోంది. ముఖ్యంగా చంద్రబాబు అరెస్టు అంశాన్ని సభలో చర్చకు పెట్టబోతోంది. అలాగే తమ ప్రభుత్వం సాధించిన విజయాలను కూడా పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చేందుకు సీఎం జగన్ సిద్ధమవుతున్నారు. ఈ నేపథ్యంలో విపక్ష టీడీపీ కీలక నిర్ణయం తీసుకుంది.

గురువారం ప్రారంభమయ్యే ఏపీ అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యే అంశంపై చర్చించేందుకు ఆ పార్టీ శాసనసభాపక్షం ఇవాళ సమావేశమైంది. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన టీడీపీ శాసనసభా పక్ష సమావేశానికి పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జూమ్ మీటింగ్ ద్వారా హాజరయ్యారు. రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరయ్యారు. ఈ భేటీలో నేపథ్యం నుంచి అసెంబ్లీకి హాజరు కావాలని పార్టీ నేతలు నిర్ణయించారు. చంద్రబాబు అరెస్ట్ తదనంతర పరిణామాలపైనా చర్చించిన శాసనసభాపక్షం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది.

అసెంబ్లీ సమావేశాలకు వెళ్లాలని టీడీపీ శాసనసభాపక్షం నిర్ణయించిన నేపథ్యంలో నారా లోకేష్ తమ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు కీలక సూచనలు చేశారు. పోరాటమే అజెండాగా ప్రజల కోసం ఎన్ని అవమానాలైనా భరిద్దామని లోకేష్ పిలుపునిచ్చారు. చంద్రబాబు అక్రమ అరెస్టు, ప్రజా సమస్యలపై ప్రస్తావించేందుకు చట్టసభల వేదిక వదులుకోకూడదని లోకేష్ ఈ సందర్భంగా పార్టీ ప్రజాప్రతినిధులకు తెలిపారు.

సభలో పోరాటం చేద్దాం, ఏధులోన్నూ పోరాటం చేద్దామని నారా లోకేష్ వారికి సూచించారు. చంద్రబాబు అరెస్టు అక్రమమనే విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ నేతల్ని లోకేష్ కోరారు. సభలో మైక్ అవకాశం ఇవ్వకుంటే నిరసన ద్వారా సాధిద్దామని వారికి తెలిపారు. చంద్రబాబు అక్రమ అరెస్ట్ పై ఉద్యమించాలని నిర్ణయించినట్లు లోకేష్ వెల్లడించారు.

తిరుమలలో సింహ వాహనంపై యోగనరసింహుడి అలంకారంలో శ్రీ మలయప్ప స్వామి!

తిరుమల/తిరుపతి: తిరుమలలో సింహ వాహనంపై యోగనరసింహుడి అలంకారంలో శ్రీ మలయప్ప స్వామి భక్తులను ఆశీర్వదించారు.

తిరుమలలో శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో మూడో రోజైన బుధవారం ఉదయం శ్రీ మలయప్పస్వామి సింహ వాహనంపై యోగనరసింహుడి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.

వాహనం ముందు గజరాజులు నడుస్తుండగా, భక్తజన బృందాలు భజనలు, కోలాటాలు, జయంగార్ల హాంబేతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ కోలాహలంగా జరిగింది.

సింహ వాహనం ధైర్యసిద్ధి అని పురాణాలు చెబుతున్నాయి. శ్రీవారు మూడో రోజు ఉదయం దుష్టశిక్షణ, శిష్టరక్షణ కోసం సింహ వాహనాన్ని అధిరోహించారు.

సింహం పరాక్రమానికి, ధైర్యానికి, తేజస్సుకు, ఆధిపత్యానికి, మహత్వానికి సంకేతం. ఉదయం నిద్ర లేచగానే దర్శించే వస్తువుల్లో సింహదర్శనం అతి ముఖ్యమయింది. సింహ రూప దర్శనంతో పైన పేర్కొన్న శక్తులన్నీ చైతన్యవంతమవుతాయి. సోమరితనం నశించి పట్టుదలతో ప్రవర్తించి విజయస్ఫూర్తి సిద్ధిస్తుంది.

అజ్ఞానంతో ప్రవర్తించే దుష్టులను హరించడంలో నేను, నా వాహనమైన సింహమూ సమాన ప్రయత్నంతో ఉంటామని ఈ సింహ వాహనోత్సవం ద్వారా శ్రీవారు నిరూపించారు. తిరుమలలో రాత్రి 7 నుంచి 9 గంటల వరకు ముత్యపుపందిరి వాహనంపై స్వామివారు అభయమిస్తారు.

వాహనసేవలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి, తిరుమల శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి, టీటీడీ అధికారులు, వేలాది మంది భక్తులు పాల్గొన్నారు.

తిరుమలలో భక్తుల రద్దీ సాధారణంగా ఉంది. తిరుమలలో శ్రీవారిని 67, 267 మంది భక్తులు దర్శించుకున్నారు. తిరుమలలో శ్రీవారికి 20, 628 మంది భక్తులు తలనీలాలు సమర్పించుకున్ని మొక్కులు తీర్చుకున్నారు. హుండీ కానుకల ద్వారా శ్రీవారికి రూ. 2 కోట్ల 58 లక్షల రూపాయల ఆదాయం వచ్చింది. తిరుమలలో రెండు కంపార్ట్ మెంట్లలో భక్తులు వేచి ఉండగా మంగళవారం శ్రీవారిని దర్శించుకోవడానికి రెండు గంటల మాత్రమే సమయం పట్టింది.

గంపలగూడెం గాంధీ సెంటర్లో భక్తిశ్రద్ధలతో హనుమాన్ చాలీసా పారాయణ

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): వినాయక నవరాత్రి వేడుకల్లో భాగంగా గంపలగూడెం గాంధీ సెంటర్లో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరంలో హనుమాన్ చాలీసా పారాయణ భక్తిశ్రద్ధలతో జరిపారు. మేదూరు చెందిన ముత్యాల వెంకటేశ్వరరావు భక్త బృందంచే అద్యంతం భక్తి భావంతో 11 పర్యాయాలు నిర్వహించిన కార్యక్రమం లో మహిళలు విశేషంగా పాల్గొన్నారు. ముందుగా వినాయకునికి సామూహిక కుంకుమార్చన తెలిపారు. కమిటీ సభ్యులు తగిన ఏర్పాట్లు చేశారు. భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు.

మండల స్థాయిలో జగనన్నకు చెబుదాం వినియోగించుకోవాలి

● 22న నెల్లిమర్ల, ● 27న గజపతినగరం,
● 29న చీపురుపల్లిలో జెడెసి

విజయనగరం: ప్రజ ల సమస్యల పరిష్కా రం కోసం మండల స్థాయిలో ప్రభుత్వం నిర్వహిస్తున్న జగనన్నకు చెబుదాం కార్య క్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఒక ప్రకటనలో కోరారు. గ్రామీణ ప్రజలు జిల్లా కేంద్రానికి రావాల్సిన అవసరం లేకుండా, మండలాల్లోనే జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందని తెలిపారు. ఈనెల 22న నెల్లిమర్ల, 27న గజపతినగరం, 29న చీపురుపల్లి మండల పరిషత్ కార్యాలయాల్లో ఉదయం 10 గంటలకు జగనన్నకు చెబుదాం కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆయా మండలాల ప్రజలు ఈ కార్యక్రమానికి హాజరై, వినతులను అందజేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్‌తోపాటు, వివిధ శాఖల జిల్లా అధికారులంతా ఈ కార్యక్రమంలో పాల్గొని వినతులు స్వీకరిస్తారని తెలిపారు.

కెనడాలో ఉగ్రవాదానికి 4 దశాబ్దాల చరిత్ర!

కెనడాలో ఖలిస్థాన్ టైగర్ ఫోర్స్ నేత హరదీప్ సింగ్ నిజ్జర్ ను భారత ప్రభుత్వ ఏజెంట్లు హత్య చేశారంటూ కలకలం రేపారు.. ఆ దేశ ప్రధాని జస్టిన్ ట్రూడో. అంతేకాకుండా కెనడాలో భారత దౌత్యవేత్తను బహిష్కరించారు. దీనికి దీటుగా ప్రతిస్పందించిన భారత్ తమ దేశంలోని కెనడా సీనియర్ దౌత్యవేత్తను దేశం విడిచిపోవాలని అల్టిమేటం జారీ చేసింది. దీంతో ఒక్కసారిగా ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు పెరిగాయి.

కాగా కెనడాలో భారత వ్యతిరేకత ఇప్పటిది కాదని తెలుస్తోంది. కెనడాలో ఖలిస్థాన్ ఉగ్రవాద మూకలు 40 ఏళ్ల నుంచే తమ కార్యకలాపాలను సాగిస్తున్నాయని చెబుతున్నారు. మానవ అక్రమ రవాణా, హత్యలు చేయడం, వ్యవస్థీకృత నేరాలు, చట్టవ్యతిరేక కార్యలాపాలకు పాల్పడటం వంటివి ఖలిస్థాన్ టైగర్ ఫోర్స్ చేస్తోందని ఆరోపణలు ఉన్నాయి. కెనడాలో పెద్ద ఎత్తున సిక్కు ఓటర్లు ఉండటం.. వారంతా తమ పార్టీకి మద్దతు ఇస్తుండటంతో జస్టిన్ ట్రూడో వారిని వెనకేసుకొస్తున్నారని పేర్కొంటున్నారు.

భారత్ తర్వాత ప్రపంచంలో కెనడాలోనే సిక్కు జనాభా అధికంగా ఉండటం గమనార్హం. కెనడా జనాభా లెక్కల ప్రకారం దాదాపుగా 8 లక్షల మంది సిక్కులు (మొత్తం కెనడా జనాభాలో 2%పైగా) ఉన్నారని అంటున్నారు. అంతేకాకుండా వీరి జనాభా శరవేగంతో పెరుగుతోందని చెబుతున్నారు. కెనడాలో న్యూ డెమోక్రాటిక్ పార్టీ (ఎన్‌డీపీ) పగ్గాలను సిక్కు నాయకుడైన జగ్మీత్ సింగ్ ధాలివాల్ 2017లో చేపట్టారు. ఆ తర్వాత ఆయన ఖలిస్థాన్ వేర్పాటువాదులకు తన మద్దతును అందజేస్తూ వస్తున్నారు.

2021లో ప్రధానమంత్రి జస్టిన్ ట్రూడోకు చెందిన లిబరల్ పార్టీ మెజార్టీ స్థానాలను గెలవలేకపోవడంతో ఎన్‌డీపీ మద్దతు తీసుకోవాల్సి వచ్చింది. దీంతో ఖలిస్థాన్ వేర్పాటువాదులు పేట్రేగిపోతున్నారు. తమ ప్రభుత్వం కొనసాగడానికి జగ్మీత్ సింగ్

మద్దతు అవసరం కావడంతో ప్రస్తుత ప్రధాని జస్టిన్ ట్రూడో వారిని ఏమీ చేయలేకపోతున్నారు.

భారతీయులపై దాడులు జరుగుతున్నా, హిందూ దేవాలయాలను ధ్వంసం చేస్తున్నా, భారత రాయబార కార్యాలయంపై దాడులు జరిగినా జస్టిన్ ట్రూడో లైట్ తీసుకున్నారు. ఎన్నోసార్లు భారత్.. ఈ విషయంలో కెనడాకు విజ్ఞప్తులు చేసింది. అయినా ట్రూడో వినినట్టుగా పదిలేశారు. ఉగ్రమూకలు మరింత చెలరేగిపోతున్నా ప్రధాని ట్రూడో ఏమీ చేయలేకపోతున్నారు.

ఒక్క కెనడాలోనే కాకుండా బ్రిటన్, ఆస్ట్రేలియా, అమెరికాల్లోనూ ఖలిస్థాన్ మూకలు చెలరేగిపోతున్నాయి. ఈ ఏడాది జూలైలో ఆస్ట్రేలియాలో భారత విద్యార్థులను రాడ్లతో చితకబాదాయి. బ్రిటన్ లో భారతీయ జాతీయ జెండాను ధ్వంసం చేశారు. ఇలా పలు హింసాత్మక చర్యలకు పాల్పడుతున్నారు. భారత కార్యాలయాలు, హిందూ ఆలయాలపై విచ్చలవిడిగా దాడులు చేస్తున్నారు. మార్చిలో లండన్ లో భారత హైకమిషనర్ కార్యాలయంపై దాడి జరిగిన సంగతి తెలిసిందే.

2022 మేలో మొహాలిలో పంజాబ్ ఇంటెలిజెన్స్ హెడ్ క్వార్టర్స్ పై గ్రెనేడ్ దాడి వెనుక కూడా ఖలిస్థాన్ మూకల హస్తం ఉంది.

ప్రస్తుతం కెనడా పార్లమెంటులో 18 మంది సిక్కు ఎంపీలు ఉన్నారు. మరోవైపు కెనడాలోనే సిక్స్ ఫర్ జస్టిస్ (ఎస్ఎఫజే) అనే సంస్థ ప్రత్యేక ఖలిస్థాన్‌పై రిఫరెండం చేపట్టి తమకు లక్ష మందికిపైగా మద్దతు పలుకుతున్నట్టుగా ప్రకటించింది.

అంతేకాకుండా దివంగత ప్రధానమంత్రి ఇందిరాగాంధీ హత్యను కీర్తిస్తూ జూన్ 4న ఖలిస్థాన్ ఉద్యమకారులువివిధ కార్యక్రమాలు చేపట్టినా కెనడా ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదు. రక్తపు మడుగులో పడి ఉన్న ఇందిర, ఒక సిక్కు చేతిలో తుపాకీ ఉన్న చిత్రాలకు సంబంధించిన కటౌట్లు కెనడాలోని ప్రధాన నగరమైన టొరాంటో వీధుల్లో ఏర్పాటయ్యాయి. దర్బార్ సాహిబ్ పై దాడులకు ప్రతీకారంగానే ఈ హత్య జరిగిందంటూ దానిపై రాసి హత్యను సమర్థించుకున్నారు.

ఇందిర హత్యని ఒక సంబరంగా పేర్కొంటూ 2002లో టొరాంటో ప్రధాన కేంద్రంగా ప్రచురితమయ్యే సంజా సవేరా మ్యాగజైన్ కథనాలు వండి వార్చింది. ఆలాంటి పత్రికకు ప్రభుత్వం అత్యధికంగా వాణిజ్య ప్రకటనలు ఇవ్వడం ద్వారా తన వైఖరి ఏంటో చెప్పకనే చెప్పింది.

ప్రస్తుత ప్రధాని జస్టిన్ ట్రూడో తండ్రి పియరే ట్రూడో 1980లో కెనడా ప్రధానిగా ఉన్నారు. అప్పట్లోనే ఖలిస్థాన్ కార్యకలాపాలపై భారత ప్రధానిగా ఉన్న ఇందిరాగాంధీ ఆయనకు ఫిర్యాదు చేశారు. అయినప్పటికీ ఆ నాటి ప్రభుత్వం కూడా ఉదాసీనంగానే వ్యవహరించింది.

ఇందిరాగాంధీ హత్య తర్వాత కొన్నాళ్లు స్తబ్దుగా ఉన్నప్పటికీ ఇటీవల కాలంలో మళ్లీ ఖలిస్థాన్ ఏర్పాటువాదులు పేట్రేగుతున్నారు. చైనా, పాకిస్థాన్ వంటి దేశాలు ఖలిస్థాన్ వేర్పాటు వాదులకి సాయం అందిస్తున్నాయని అంటున్నారు.

ఏయూ లో తాపీ ధర్మారావు జయంతి వేడుకలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రప్రదేశ్ అధికార భాషాసంఘం, ఆంధ్రవిశ్వకళాపరిషత్, తెలుగు విభాగం & సమైక్య భారతి సంయుక్త ఆధ్వర్యంలో తెలుగు మాధ్యమాల దినోత్సవాన్ని పురస్కరించుకొని తాపీ ధర్మారావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ముందుగా తాపీ ధర్మారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సమావేశానికి తెలుగు శాఖాధిపతి ఆచార్య జర్రా అప్పారావు అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం అధ్యక్షులు శ్రీ ఏ విజయబాబు హాజరయ్యారు.ఆయన ప్రసంగిస్తూ తాపీ ధర్మారావు జీవితం మొదట సంప్రదాయవాదిగా ప్రారంభమైందని విస్తృత పుస్తక పఠనంతో అభ్యుదయ దృక్పథంతో హేతువాదిగా నాస్తికుడిగా మారాడన్నారు. ధర్మారావు గతాన్ని వర్తమానానికి,భవిష్యత్ కి అలంబన చేసుకొని రచనలు చేసాడని ,ఆయన రచనలన్నీ పరిశోధనాత్మక దృక్పథంతో రచించబడ్డాయని వాటి శిరికలను బట్టి చూస్తే ఆ విషయం అర్థమవుతుందన్నారు. స్వాతంత్ర్యోద్యమంలో అక్షరాలను అందించిన పత్రికా రంగంలో వ్యవహారిక భాషను ప్రవేశపెట్టిన ఘనత తాపీ ధర్మారావుకే దక్కుతుందని అందుకే ఆయన పుట్టినరోజును తెలుగు మాధ్యమాల దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. అక్షరాన్ని నమ్మిన వ్యక్తి సుస్థిరతను సాధించి సమాజాభ్యుదయానికి పాటుపడతారని అటువంటి వారిలో ప్రథముడిగా తాపీ ధర్మారావు నిలుస్తారన్నారు. ధర్మారావు సాహిత్యం వైపు ప్రయాణిస్తూనే వ్యవహారిక భాషాపరిజ్ఞాన శీలతను సాధించి గిడుగు వారసుడిగా చరిత్రకెక్కారన్నారు. కావ్యభాషకు మౌఖిక భాషతోడైతే ఆ సాహిత్యం పదికాలాలు మనగలుగుతుందని అప్పుడు భాష పరిపుష్టమౌతుందన్నారు. ఒకే భాషా సాహిత్యం కంటే భిన్నసంస్కృతుల సంగమ సాహిత్యం పలన భాష పరిపక్వతపొంది అనువాద సాహిత్యం వైపు ఆ భాషా సౌందర్యం వెల్లడవుతుందన్నారు. ప్రాచీన సాహిత్యం ఈ నాటికీ కూడ అజరామరం ఉండటానికి కారణం ఆనాటి కవులు సంస్కృతాంధ్ర భాషలలో పాండిత్యం కలిగి ఉండటమేనన్నారు. అటువంటి పాండితప్రకర్షగల ధ్రువతుడు తాపీ ధర్మారావని అందుకే ఆయనను ఆంధ్ర సాహితీ వితరద అని కొనియాడుతున్నారన్నారు. ధర్మారావు ఒక వైపు సాహిత్యానికి, మరొక వైపు పత్రికారంగానికి సేవలందిస్తూ పిడివాదులైన గ్రాంధికవాదులతో సహేతుకమైన విమర్శలతో వ్యవహారిక భాషాధ్యమానికి ఊతంగా నిలిచారన్నారు.

ఆత్మీయ అతిథిగా విచ్చేసిన ఆచార్య జి యోహాన్ బాబు మాట్లాడుతూ తాపీ ధర్మారావు సత్యనిష్ఠగల వ్యక్తిని ఏ విషయానైనా కుండబద్దలు కొట్టినట్లు చెప్పటం ఆయన ప్రత్యేకతని అందుకే ఆయన అందరికీ దారునికుడు, మార్గదర్శకుడయ్యారన్నారు. శాస్త్రీయ పరిశోధకుడిగా తాపీ ధర్మారావు అనే అంశంపై ఆచార్య వెలమల సిమ్మన్న మాట్లాడుతూ ధర్మారావు పేరులోనే ధర్మం ఉందని దానిని జీవితంలో పాటించి పదిమందిని ఆ మార్గంవైపు ప్రయాణించేలా చేసిన మహానీయుడు తాపీ ధర్మారావన్నారు. అయన రచనలన్నీ శాస్త్రీయతతో ముడిపడి నవేనని ఉదాహరణకు దేవాలయాలపై బూతుబొమ్మలెందుకు, పెళ్ళి దాని పుట్టుపూర్వోత్తరాలు వంటి విషయాలపై నిగ్గుతేల్చి సాధికారమైన పరిశోధనాత్మకమైన రచనలు చేసారన్నారు. విజయవిలాసం-హృదయోల్లాస వ్యాఖ్యపై డా దివి సూర్యారావు మాట్లాడుతూ చేమకూర నాడిని పసిగట్టిన వ్యక్తి తాపీ ధర్మారావేనని, చేమకూర చమత్కృతిని ప్రతి పద్యంలో విశ్లేషణ చేసిన ధర్మారావుకి కేంద్రసాహిత్య అవార్డు లభించిందని, కావ్యానికి కాకుండా వ్యాఖ్యానికి అవార్డు రావటం ధర్మారావు ప్రతిభను వెల్లడిస్తుందన్నారు.సభానంతరం అతిథులను,వక్తలను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమం లో తెలుగు ఆచార్యులు డా ఏ సీతారత్నం ,డా ఏ ఈశ్వరమ్మ ,డా బూసి వెంకటస్వామి ,డా కట్టెపోగు రత్నశేఖర్ ,డా సెంట్రాల లావణ్య ,డా ఏ వెంకటేశ్వర్లు (యోగి),సమైక్య భారతి జాతీయ సమన్వయకర్త శ్రీ ఏ కన్నయ్య,డా మరడాన సుబ్బారావు, అడపా రామకృష్ణ, పరిశోధక విద్యార్థులు, స్నాతకోత్తర విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పాదయాత్ర చేస్తున్న జన సైనికుడికి సంఘీభావం తెలిపిన పరవాడ జనసేన నాయకులు... గోవింద్

పరవాడ, (విశాఖ సమాచారమ్): జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ కు ఏరాలి మాని అయినా విశాఖ వాస్తవ్యుడు సత్తిబాబు వచ్చే ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి కావాలని రాష్ట్ర ప్రజలందరూ బాగుండాలని కోరుకుంటూ బుధవారం విశాఖపట్నం నుంచి తిరుపతి వరకు కాలినడకన యాత్ర చేపట్టారు. వెంకటేశ్వర స్వామికి మొక్కులు చెల్లించు కుంటానని సత్తిబాబు అన్నారు. ఆయన యాత్ర దిగ్విజయంగా కొనసాగాలని లంకెలపాలెం జంక్షన్ లో పెందుర్తి నియోజక వర్గ జన సైనికులు, పరవాడ నాయకులు బుగిడి గోవింద సత్తిబాబుని కలిసి సంఘీభావం తెలియజేశారు.

చెలిమితోడ

డా. కొచ్చర్లకోట వెంకట సత్యనారాయణ మూర్తి
(Dr.kvs), 9538742224

అ.వె. కనికరంబులేని కామందు సేవలు
వీడవలెను, వాడి విత్తు వలదు.
మనసు కలిగి నీకు మంచినే రైదివాని
సేవ చేయవలెను చెలిమి తోడ

అ.వె. రాతినతివ చేయ రామచంద్రుడు గొప్ప
శిలను రాము చేయు శిల్పి ఘనుడు
మహిమ యున్నదచట మానవత్వమిచట
చింత చేసి చూడ చెలిమితోడ

సంక్షేమ హాస్టళ్ళకు సన్న బియ్యం సరఫరా చేయాలి

నక్కపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లిమండలం ఏపీ అంబేద్కర్ గురుకులం పాఠశాల లో సంక్షేమ హాస్టలకు సన్న బియ్యం సరఫరా చేయాలని దళిత సేవా పరిరక్షణ, (డి యస్ పి)జిల్లా అధ్యక్షులు యాదగిరి దాసు, డీకేఎస్ఎస్ దళిత కులాల సంక్షేమ సేవా సంఘం జిల్లా అధ్యక్షులు చిట్ల చలపతి డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని గురుకుల బాలికల హాస్టల్ వద్ద వారు విలేకరులతో మాట్లాడారు. ఇటీవల తెలంగాణ ప్రభుత్వంలో అధికమంది బాలికలు ఆసుపత్రి పాలైన సంఘటన మీడియా ద్వారా అందరికీ తెలిసిందన్నారు. రెండు నెలల క్రితం ఎస్జిఆర్ జిల్లాలో కూడా హాస్టల్లోని విద్యార్థులు కలుసిత ఆహారం వలన ఇబ్బందులకు గురయ్యారని విషయాన్ని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడైనా సంక్షేమ హాస్టళ్ళకు సన్న బియ్యం సరఫరా చేయాలని వారు డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ మేరకు ఈ నెల 23న దళిత ప్రతినిధులం గళ్ళన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వారితోపాటు అనకాపల్లి జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ఎం అప్పలరాజు ఉన్నారు.

8 కిలోమీటర్లు తారు రోడ్డు సౌకర్యం తక్షణమే కల్పించాలి?

అరకులోయ, (విశాఖ సమాచారమ్): బుధవారం హుకుంపేట మండలము తడిగిరి పంచాయతీ. కొండ దీడిపుట్టు. గ్రామానికి ఏపీ ఆదివాసి కాంగ్రెస్ రాష్ట్ర చైర్ పర్సన్ మరియు అరకు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి శ్రీమతి పాచి సెంట శాంతకుమారి పర్యటనలో భాగంగా తడిగిరి నుండి పి వి టి జ గ్రామము. బరింగిబంధ వరకు సుమారు 8 కిలోమీటర్లు కొండలు, వాగులు చాలా దౌర్భాగ్య, పరిస్థితిలో ఈ గ్రామ ప్రజలు జీవిస్తున్నారు. వర్షం పడితే నడక మార్గంలో రావాలన్న రెండు మూడు.వాగులు గడ్డలు దాట కొండ నుంచి కిందికి దిగవలసిన పరిస్థితి వస్తుంది. చాలా బాధాకరమైనటువంటి విషయము. పీవీటి జ గ్రామానికి సరి అయిన రహదారి సౌకర్యము లేకపోవడం వలన. మండల కేంద్రానికి మండల అధికారుల వద్ద ఆసుపత్రి వద్ద రావాలన్నా.సంతకు నిత్యావసర సరుకులు కొనుక్కోవాలన్న పండించిన పప్పు దినుసులు కూరగాయలు అటవీ వస్తువులు అమ్ముకోవాలన్న చాలా ఇబ్బందికరమైన పరిస్థితి. అదేవిధంగా ఆనారోగ్య పరిస్థితుల్లో అత్యవసర సమయంలో 108 వాహనము కూడా రాదు గర్భిణి స్త్రీలు చంటి పిల్లలు వృద్ధులు ఈ రహదారి వలన ఆరోగ్యం క్షీణించి చాలామంది మరణించడం జరిగింది.ఈ సమస్య కోసం అనేకసార్లు ప్రజాప్రతినిధులకు జిల్లా కలెక్టర్ గారికి ఐటిడిఏ. అధికారికి సంప్రదించిన ఫలితం లేదని గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు ఇప్పటికైనా ఆదివాసుల కోసం చిత్త శుద్ధి ఉంటే అరకు నియోజకవర్గ గౌరవ నీయులు. ఎమ్మెల్యే, హుకుంపేట జడ్పిటిసి. ఎంపీపీ. అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ గారు మరియు ఐటీడీఏ ప్రాజెక్టర్ అధికారి వారు తక్షణమే స్పందించి తడిగిరి నుండి పివిటిజ. గ్రామము బరింగి బంద. వరకు తారు రోడ్డు సౌకర్యం తక్షణమే కల్పించాలని కాంగ్రెస్ పార్టీ నుండి డిమాండ్ చేస్తున్నాము లేని యెడల గ్రామస్తులతో కలిసి భారీ ఎత్తున సమస్య పరిష్కారం అయ్యే అంతవరకు కాంగ్రెస్ పార్టీ ద్వారా పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నామని ప్రజా ప్రతినిధులకు ప్రభుత్వ అధికారులకు హెచ్చరిస్తున్నాముఈ కార్యక్రమంలో పిసిసి. డెలిగేట్ మెంబర్ పాపిసెంట.చిన్న స్వామి హుకుంపేట మండల కాంగ్రెస్ పార్టీ ఉప అధ్యక్షుడు వంతల రామకృష్ణ మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు సిదరి రాదలక్ష్మి. దుంబ్రిగూడ మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తడ బారికి భీమారావు. కాంగ్రెస్ పార్టీ నాయకుడు సిదారి మంగరాజు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

దళిత ప్రతినిధులు గర్జన ను జయప్రదం చేయండి

నక్కపల్లి, (విశాఖ సమాచారమ్): పాయకరావుపేట నియోజకవర్గం పాయకరావుపేట పట్టణం లో దళిత సమావేశం జరిగింది అందులో భాగంగా ఈ నెల 23న అనకాపల్లి జిల్లా నర్సీపట్నం లో జరుగుతున్న సదస్సును జయప్రదం చేయండి అని ఈరోజు పాయకరావుపేటలో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా యస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి పల్లా విలియం కిరీపిలువు నిచ్చారు ఈ కార్యక్రమం లో జిల్లా మాల మహానాడు అధ్యక్షులు బోడపాటి శ్రీను 13వ వార్డ్ మెంబర్ తాటిపాక లావరాజు బండుల కనకరాజు కాలమహార్ దాసు కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో నీమాస్త్రం తయారీ

నర్సీపట్నం, (విశాఖ సమాచారమ్): నర్సీపట్నం మండలం అప్పన్నపాలెం గ్రామంలో ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో రైతులు పరి పాలనికి లార్వా. గుడ్డుదశలో ఉన్న చిన్నచిన్న పురుగుల నివారణకు వేపాకు, దేశివాలి ఆవు మూత్రం, ఆవుపేడతో రైతులు నీమాస్త్రం తయారు చేసుకున్నారు. ఈ విధంగా తయారు చేయడం వలన తక్కువ పెట్టుబడి అవుతుంది, దీని ద్వారా పండించే పంటలు తినడం వలన ఆరోగ్యంగా ఉండవచ్చునని రైతులకు యూనిట్ నిన్చార్జ్ నాగేశ్వరరావు, ఎల్2 రమా పేర్కొన్నారు.

పూర్వపు విద్యార్థులు పాఠశాలకు కుర్చీలు బహుకరణ

నక్కపల్లి, (విశాఖ సమాచారమ్): పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 1991-92 10వ తరగతి బ్యాచ్ విద్యార్థులు తమ చదువుకున్న పాఠశాలకు 10 మోలిడేట్ ఫర్నిచర్ కుర్చీలు బహుకరణగా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు రాణి లలిత ఈ పూర్వపు విద్యార్థులంతా తమ తమ రంగాలలో రాణించాలని వారికి భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని దీవించారు. అలానే ఇక్కడ ఆత్మీయ సమ్మేళనం జరుపుకుంటున్న పూర్వ విద్యార్థులందరూ తమ యొక్క సహాయ సహకారాలు అందించి తమ పాఠశాల అభివృద్ధికి సహకరించాలని అమె కోరారు పాఠశాల వైస్ చైర్మన్ కొల్లాటి లోవ కన్నబాబు ఉపాధ్యాయులు ఎస్ వి ఎస్ లక్ష్మి అర్జమ్మ సత్యవతి సుందర రావు టి రమణ సహాయక సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

జగన్, వైసిపి సోషల్ మీడియా దురాగతాలు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ లు వైసిపి ప్రభుత్వం పై దుష్ప్రచారం చేస్తున్నారని వాళ్లకు ఈనాడు ఆంధ్రజ్యోతి పేపర్లు ఏబీఎన్ ఈటీవీ టీవీ5 వంటి మీడియా సంస్థలు ఉన్నాయని వీటివల్ల మీ బిడ్డకు అన్యాయం జరుగుతుందని ప్రభుత్వ కార్యక్రమాల్లో విద్యార్థుల దగ్గర నుండి అన్ని వర్గాల ప్రజలు వరకు నాకు పేపర్ లు లేవు ఛానల్ లేవు అని చెప్పి ప్రజలను ముఖ్యమంత్రి జగన్ రెడ్డి మోసం చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కొణతాల వెంకటరావు జగన్ రెడ్డి పై విరుచుకుపడ్డారు. చంద్రబాబు నాయుడును లోకేష్ ను ఎదుర్కోవడానికి ప్రభుత్వ ధనంతో వైసిపి సోషల్ మీడియా, మరియు సాక్షి పేపర్ సాక్షి మీడియాతో పాటు టీవీ9, ఎన్టీటీ, జేమంతర్ న్యూస్, పిడి టీవీ న్యూస్, ఏపీ పొలిటిక్స్, ఐ డ్రీమ్ మీడియా, ఈగల్ ఆంధ్ర,తెలుగు పాపులర్ టీవీ, త్రి మీడియా డాట్ కం,మన సెలబ్రిటీ, ప్రజా చైతన్యం, జనం మాట, టార్గెట్ 175, జర్నలిస్టు సాయి, సుమన్ టీవీ, యూట్యూబ్ ఛానల్స్ ద్వారా తెలుగుదేశం పార్టీ చంద్రబాబు నాయుడు, లోకేష్, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వారి కుటుంబ సభ్యులపై సభ్య సమాజం తలదించుకునే విధంగా బూతులు మాట్లాడే విధంగా వైసిపి కి పనిచేసే వారిని జీతాలకు పెట్టుకొని బురదజల్లే ప్రయత్నం చేసినప్పటికీ చంద్రబాబు నాయుడుకు లోకేష్ కు పవన్ కళ్యాణ్ కు వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేక సకల శాఖ మంత్రి సజ్జల రామకృష్ణారెడ్డి సోషల్ మీడియా నడపడానికి ఎండిగా గుర్రంపాటి దేవేందర్ రెడ్డి, సజ్జల భార్గవ రెడ్డి లను నియమించి నానా రచ్చ చేస్తున్నప్పటికీ జగన్ రెడ్డి దురాగతాలను ప్రజలు ఒక కంట కనిపెడుతూనే ఉన్నారని అన్నారు వైసిపి పాలనతో ప్రజలు విసిగిపోయారని అప్పులు చేసి పబ్బం గడుపుకుంటూ ప్రజలపై భారాలు వేస్తూ రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారని వెంకటరావు మండిపడ్డారు. ఇటువంటి నియంతలు చరిత్రలో మనకు యూరప్ ను జయించాలని జర్మన్ అధినేత హిట్లర్ చివరకు ఆత్మహత్య చేసుకున్నారని, ప్రపంచాన్ని జయించాలని అలెగ్జాండర్ దోమ కుట్టి చనిపోయారని, అలాగే ఎంతోమంది కాలగర్భంలో కలిసిపోయారని జగన్ రెడ్డి ఈ విషయాలు తెలుసుకుంటే మంచిదన్నారు. చంద్రబాబు లోకేష్ పై ఎన్ని అక్రమ కేసులు పెట్టిన చివరకు న్యాయమే గెలుస్తుందని, నీ కుట్రలు, కంతంత్రాలు, మాయాలు, అబద్ధ ప్రచారాలు, అన్నిటినీ ప్రజలు నిశితంగా గమనిస్తున్నారని, వైసీపీకి పోయే కాలమే దగ్గర పడిందని వెంకటరావు అన్నారు.

పరవాడ జగన్నాథం వీధిలో భారీ అన్న సమారాధన

పరవాడ (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా పరవాడ గ్రామంలో వినాయక చవితి మహోత్సవాలలో భాగంగా జగన్నాథం వీధి లో పెద్ద చెరువు రైతు సంఘం అధ్యక్షులు రెడ్డి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకుని ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మి శ్రీనివాసరావు బుధవారం దర్శనం చేసుకున్నారు. అనంతరం అన్నసమారాధన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు , జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రాము నాయుడు , ఉప సర్పంచ్ బందారు రామారావు, వైసిపి నాయకులు పాతల అప్పలనాయుడు, వత్రి హరి, పైల పైడం నాయుడు,, పైల సురేష్, ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

శివుని మండపానికి విరాళాలు అందజేసిన పలువురు నాయకులు

పరవాడ, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా పరవాడ మండలం కలపాక పంచాయతీ పరిధిలో శివుని ఆలయ మండపం నిర్మాణానికి రావాడ సర్పంచ్ మోటూరు సన్యాసినాయుడు విరాళంగా 10 వేలు, నాయుడుపాలెం సర్పంచ్ కె పరలక్ష్మి సీతారామయ్య 5వేలు, వైస్ ఎంపీపీలు బంధం నాగేశ్వరరావు 5వేలు, భూన అప్పలరాజు 5వేలు రూపాయలను అందజేశారు. వీరికి కలపాక సర్పంచ్ బోండా కనకరావు మరియు ఆలయ కమిటీ పెద్దలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియపరిచారు.ఈ కార్యక్రమంలో ఇందల రామారావు (గురువు) గ్రామ అధ్యక్షులు, గంగిరెడ్డు మోహన్ రావు బూత్ కన్వీనర్, మహేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు అరెస్టుకు నిరసనగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): భారతదేశంలో ప్రజలు మనుగడకు స్వేచ్ఛగా జీవించుటకు రాజ్యాంగాన్ని వ్రాసి రాసిన రాజ్యాంగాన్ని చట్టబద్ధంగా మేధావులు పెద్దలు, సమక్షమున ఆమోదించి ప్రజలకు ఈ చట్టాలను వినియోగించుకోవాలని చెప్పిన రాజ్యాంగానికి జగన్ రెడ్డి ప్రభుత్వం తూట్లు పొడుస్తుందని 84వ వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాదంశెట్టి నీలబాబు వైసీపీ ప్రభుత్వం పై విరుచుకుపడ్డారు. బుధవారం స్థానిక భీమునిగుమ్మంలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి తెలుగుదేశం పార్టీ నాయకులు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా నేలబాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి పాలనలో చట్టాలన్నీ జగన్ రెడ్డికి చుట్టాలుగా మారి రాజ్యాంగానికి తూట్లు పొడిచి, చట్టాలను అపహాస్యం చేసి చట్ట విరుద్ధ పరిపాలన చేస్తూ. తెలుగుదేశం అధినేత మాజీ ముఖ్యమంత్రి ఏడు పదులు వయసు దాటిన ఆంధ్రుల ఆశాజ్యోతి అయిన నారా చంద్రబాబునాయుడును చట్టానికి విరుద్ధంగా అక్రమార్గంగా అన్యాయంగా అరెస్టు చేయించి, రాజ్యాంగానికి విరుద్ధంగా భయానక వాతావరణం సృష్టించి పరిపాలన కొనసాగిస్తున్న ముఖ్యమంత్రి జగన్ రెడ్డికి మంచి బుద్ధి ప్రసాదించాలని తమరు వ్రాసిన చట్టాలను గౌరవించే విధంగా అధికారులకు కనువిప్పు కలగాలని చంద్రబాబు నాయుడు స్వచ్ఛమైన మచ్చలేని నాయకునిగా విడుదల కావాలని ఆకాంక్షిస్తూ అంబేద్కర్ని ప్రార్థించడం జరిగిందని నీలబాబు తెలిపారు . ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కొట్టి రాంబాబు, కొట్టి రామకృష్ణ, తలారి లక్ష్మి ప్రసాద్ సబ్బవరపు గణేష్ పెనుమత్సు సాయిరాజు, బెల్లాన శ్రీనివాసరావు, కొట్టి ఉమా మహేశ్వరి, కాయల ప్రసన్నలక్ష్మి, పీసిట్టి హేమ, కురాకుల భారతి, కొట్టి నాగమణి, డొంక దుర్గ నాయుడు, ఇల్లపు శ్రీనివాసరావు జెట్టి నూకరాజు, షేక్ రియాజ్ పలకా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

22న నర్సీపట్నంకు రానున్న ఏపిఎస్సిపిసీఆర్ సభ్యులు సీతారాం రాక

నర్సీపట్నం, (విశాఖ సమాచారమ్): ఈ నెల 22 శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్(ఎపిఎస్సిపిసీఆర్) సభ్యులు గొండు సీతారాం నర్సీపట్నంలో పర్యటించనున్నట్టు నర్సీపట్నం ఐసిడిఎస్ సిడిపిఒ సువార్త తెలిపారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు రోడ్ మార్గాన పట్టణానికి చేరుకోనున్న ఆయన అదనపు పోలీసు ఎస్పీతో భేటీ కానున్నారన్నారు. బాల్య వివాహాలు, బాలల హక్కులు వారి సంక్షేమంపై ముడిపడి ఉన్న వివిధ అంశాలపై చర్చించనున్నారన్నారు. ఉదయం 10.30 గంటలకు వివిధ అంగన్వాడీ కేంద్రాలను సందర్శించనున్నారని, 11 గంటలకు ఆర్డీవో కార్యాలయం సమావేశ మందిరంలో ప్రజాప్రతినిధులు, వార్డు సంరక్షణ, సంక్షేమ కార్యదర్శులకు,సంబంధిత శాఖల అధికారులు, సిబ్బందికి బాల్య వివాహాల నిషేధ చట్టం, జిఓ నెంబర్ 31పై స్త్రీ,శిశు,సంక్షేమ శాఖ, వివిధ ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించనున్న అవగాహన కార్యక్రమంలో పాల్గనున్నారన్నారు. మధ్యాహ్నం 2.30గంటలకు ఏరియా ఆసుపత్రిలో పిల్లలకు అందిస్తున్న వైద్య సదుపాయాలపై పరిశీలించేందుకు సందర్శిస్తారన్నారు. 3 గంటలకు సమయానుకూలంగా వివిధ ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేటు పాఠశాలలు, కెజిబివి స్కూళ్లను సందర్శించే అవకాశం ఉందని తెలిపారు. అనంతరం రోడ్ మార్గాన మంగళగిరి బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ కార్యాలయానికి పయన మౌతారని సువార్త తెలిపారు.

వీడియో జర్నలిస్ట్ చిన్న కుమారుడు హర్షిత్ రామ్‌కు 15వేలు ఆర్థిక సాయం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఇటీవల మృతి చెందిన వీడియో జర్నలిస్ట్ బోని చిన్నా కుమారుడు హర్షిత్ రామ్ కు ఈ ఏడాది చదువు నిమిత్తం గమ్యం చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్, ఆల్ ఇండియా బీసీప్రజా వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర మహిళావిభాగ అధ్యక్షురాలు కే. సత్య లక్ష్మి 15 వేల రూపాయల నగదు అందజేశారు. ఎంవిపి కాలనీలో వున్న సంస్థ కార్యాలయంలో కెమెరామెన్ చిన్న భార్య ప్రియా కు సత్యలక్ష్మి ఈ మొత్తాన్ని బుధవారం అందచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గమ్యం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నట్టు పేర్కొన్నారు. పేదరికం వలన ఎవరు చదువుకు దూరం కాకూడదని ఉద్దేశ్యంతో ఆర్థిక సాయం అందించినట్టు తెలిపారు. క్రీడల్లో ప్రతిభ చూపిన వారికీ తమ సంస్థ తరుపున పలువురికి ఆర్థిక సాయం అందించనున్నట్టు చెప్పారు. భవిష్యత్ లో కూడా సహాయ సహకారాలు అందిస్తామన్నారు.

ఏజెన్సీ ఏరియాలో విద్య ఆరోగ్యం ప్రాధన్యత ఇస్తూ కార్యక్రమాలు చేస్తున్నట్టు చెప్పారు. ఏజెన్సీ ఏరియాలో పర్యటిస్తూ గిరిజనుల సమస్యలను గుర్తించి పరిష్కారానికి కృషి చేయనున్నట్టు పేర్కొన్నారు.

వైద్య శిబిరాలతో పాటు మహిళలను వైతన్యం చేసే కార్యక్రమాలకు రూపకల్పన చేస్తున్నట్టు చెప్పారు.

రాష్ట్ర వ్యాప్తంగా తమ సంస్థ తరుపున పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు చేయనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు,విజన్ బ్యూరో చీఫ్ బి. రవికాంత్, ట్రస్ట్ సభ్యులు సీ హెచ్. శ్రీ వాణి, కె.ధిల్లీశ్వరి , సీ హెచ్.మనిదీప్ తదితరులు పాల్గొన్నారు

జానకిరామరాజును సత్కరించిన కేపం నాయుడు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): వైస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనకాపల్లి పట్టణ శాఖ అధ్యక్షులుగా మందపాటి జానకి రామరాజు తిరిగి నియామకం ఆయన సందర్భంగా సుంకర మెట్ట శ్రీ సత్యనారాయణ స్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ కే.ఎం.నాయుడు సత్కరించారు. ఆయనతోపాటు రాష్ట్ర గవర్నర్ కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేడ శివ, ప్రముఖ వైద్యులు డాక్టర్ బొడ్డేడ లక్ష్మీనరసింహారావు,ధర్మకర్తలు తాడి కోటేశ్వరరావు, మారిశెట్టి శ్రీను, విజ్జపు వాసు, పెంటకోట అప్పలనాయుడు తదితరులు జానకి రామరాజులు సత్కరించారు

ప్రపంచ ఫాల్స్ ప్రివెన్షన్ వారోత్సవం

అనుభవ కేంద్రం ప్రారంభం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): అంతర్జాతీయంగా 18 సెప్టెంబర్ నుంచి 22 సెప్టెంబర్ వరకు ఫాల్స్ ప్రివెన్షన్ వారోత్సం పాటించబడుతున్నది. ఈ వారోత్సవాని పురస్కరించుకుని ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్యశాల, జిఎంఆర్ వరలక్ష్మి ప్రాంగణం, విశాఖపట్నం వద్ద ఒక ఫాల్స్ ప్రివెన్షన్ అనుభవ కేంద్రం బుధవారం ప్రారంభించారు. కె. కమలాకర్ విఠల్ రెడ్డి, సీనియర్ జనరల్ మేనేజర్-హెచ్.ఆర్ అడ్మిన్, అరవిందో ఫార్మా లిమిటెడ్ వారు ఈ కేంద్రం ప్రారంభించారు. ఇంటి వద్ద వృద్ధులు తుళ్ళి పడిపోవటం దెబ్బలు తగలటం ఒకోసారి ప్రాణహాని సంభవించటం మనం చూస్తుంటాము. సాధారణంగా 60 ఏళ్ళు దాటిన తర్వాత ఇలా పడిపోవటం జరుగుతుంటుంది. ఇలా ఒక వయసు వచ్చిన వారు చూపు మందగించటం తదితర కారణాల చేత నడుస్తూ నడుస్తూ పడిపోతుంటారు. అలాటి వారికి ఈ కేంద్ర మంచి అనుభ పూర్వకమైన అవగాహన కల్పిస్తుంది. సాధారణ సముచిత ముందస్తు జాగ్రత్తలతో వృద్ధులలో పడిపోయే ప్రమాదాన్ని గణనీయంగా నివారించవచ్చునని అన్నారు.

ఎల్.వి ప్రసాద్ నేత్ర వైద్యశాల, జి ఎం ఆర్ వరలక్ష్మి ప్రాంగణం, విశాఖపట్నం నందు వృద్ధులు కోసం ప్రత్యేకంగా సమగ్ర నేత్ర సంరక్షణ సేవలు అందిస్తున్నట్లు తెలిపారు.

అక్కినేనికి భారతరత్న ఇవ్వాలి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక సిద్ధార్థ సోషల్ సర్వీస్ అండ్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యములో సంస్థ కార్యాలయం లో ప్రముఖ తెలుగు సినీ నటులు,దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత నట సామ్రాట్ డా..అక్కినేని నాగేశ్వరరావు శత జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ముందుగా అక్కినేని నాగేశ్వరరావు చిత్ర పటానికి సంస్థ వ్యవస్థాపకులు బల్లా నాగభూషణము పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు..

ఈ సందర్భంగా నాగభూషణము మాట్లాడుతూ అక్కినేని నాగేశ్వరరావు తన చిన్న నాటి నుండి నాటకాలలో వేషాలు వేస్తూ తెలుగు సినీ రంగం లో ప్రవేశించి కొన్ని వందల చిత్రాలలో అపురూపమైన పాత్రలను పోషించి తెలుగు సినిమా పరిశ్రమకు గొప్ప ఖ్యాతిని తీసుకు వచ్చిన మహానటుడని,అలాగే తన నటనకు గాను ఎన్నో గొప్ప అవార్డులు అందుకున్నారని అటువంటి వ్యక్తికి భారత ప్రభుత్వం " భారత రత్న " పురస్కారాన్ని ఈ శత జయంతి ఉత్సవాల సందర్భంగా ప్రకటించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.. కార్యక్రమంలో పేదలకు బట్టలు,స్వీట్లు బల్లా చేతుల మీదుగా అంద జేసారు..ఈ కార్యక్రమం లో సిద్ధార్థ అసోసియేషన్ కార్య దర్శి ఉజ్జి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు వినకోట సిలేశ్ గుప్తా, కార్యవర్గ సభ్యులు రొబ్బి మల్లేశ్వర రావు పట్నాల కృష్ణ మోహన్,పాట్టి శ్రీరాములు అభిమాని పిరాట్ల నర సింహ మూర్తి పాల్గొన్నారు.

చంద్రబాబు ఆరోగ్యం బాగుండాలని అయ్యప్ప స్వామికి పూజలు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): వినాయక మాలధారణ చేపట్టిన తెలుగుదేశం పార్టీ స్థానిక నాయకులు మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆరోగ్యం బాగుండాలని, రాబోయే రోజుల్లో మళ్లీ ముఖ్యమంత్రిగా ప్రజలకు తమ సేవలను అందించేలా చూడాలని శ్రీ అయ్యప్ప స్వామి వారి ఆలయంలో బుధవారం నారా చంద్రబాబు నాయుడు వారి కుటుంబ సభ్యులు పేరు మీద నక్షత్ర, గోత్రములతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో యందు చంద్రబాబు నాయుడు ఆక్రమ అరెస్టుపై నిరసన కార్యక్రమం చేపట్టారు.

ఈ సందర్భంగా 82వ డివిజన్ ఇంచార్జ్ జిల్లా కార్యదర్శి పొలరపు త్రినాథ్ మాట్లాడుతూ నారా చంద్రబాబునాయుడు ఆరోగ్యం బాగుండాలని, రాబోయే రోజుల్లో మళ్లీ ముఖ్యమంత్రిగా చూడాలని అనకాపల్లి పట్టణం తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు వినాయక మాలధారణ 50 మంది వేసుకున్నారని మేమందరం ఈ తొమ్మిది రోజులు చంద్రబాబు నాయుడు కుటుంబం బాగుండాలని ఎంతో నిష్టతో ఆ ప్రథమ గణాధిపతి విఘ్నేశ్వరుని పూజిస్తున్నామని ఈ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేసిన వ్యక్తి, ఐటీ రంగాన్ని ఎంతో అభివృద్ధి పరిచిన ఘనుడు, మచ్చలేని నాయకుడు నారా చంద్రబాబు నాయుడు కి ప్రజల ఆశిస్సులతో పాటు, భగవంతుడు ఆశిస్సులు కూడా ఉండాలని కోరుకుంటున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత మళ్ళ సంతోష్, టిఎన్టయుసి జిల్లా ఉపాధ్యక్షులు పిట్ల రాజు, నియోజవర్గ అధ్యక్షులు ఆకుల నానాజి, రాష్ట్ర టిఎన్ఎస్ఎఫ్ వైస్ ప్రెసిడెంట్ ఎర్రంశెట్టి కార్తీక్, 83వ డివిజన్ నాయకులు పాలిమేర ఆనంద్, పైలా గోపి, నియోజవర్గ మీడియా కో-ఆర్డినేటర్ భానుచందర్ (అఖి), 81వ డివిజన్ నాయకులు మళ్ళ సూరిబాబు,వేగి కృష్ణ, తిప్పాన అప్పారావు, బుద్ధ జోగి నాయుడు, జొన్నాడ సురేష్, నంద్యాల గణేష్, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి వార్డును అభివృద్ధి చేస్తాం: గొలగాని హరి వెంకట కుమారి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): నగరంలోని ప్రతి వార్డును అభివృద్ధి చేయడం జరుగుతుందని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. బుధవారం ఆమె రెండవ జోన్ 11వ వార్డు పరిధిలోని అన్నా నగర్ లో సుమారు రూ. 45.3 లక్షల వ్యయంతో సీ సీ రోడ్లు, కాలువల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ నగరంలోని ప్రతి వార్డును అదర్శంగా తీసుకొని మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు చేపట్టాలని, ఇప్పటికే కోట్లాది రూపాయలు వెచ్చించి నగరంలోని ప్రతి వార్డును అభివృద్ధి చేసామన్నారు. అన్నానగర్ లో జివిఎంసి నిధులతో సుమారు రూ.45.3 లక్షలు వెచ్చించి ఏడు అంతర రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి సారధ్యంలో విశాఖ నగరం ఎంతో అభివృద్ధి సాధించిందని, ఇంకా మన నగరం మరింత అభివృద్ధి సాధించాలంటే మరల ఆయనే ముఖ్యమంత్రి కావల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జివిఎంసి కార్యనిర్వాహక ఇంజనీరు మల్కుర్రాజు, ఉప కార్యనిర్వాహక ఇంజనీరు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, సచివాలయ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

పల్నాడు కోడిపుంజుకే కాదు.. గొర్రెకు కూడా గుర్తింపు వచ్చింది

పల్నాడు: చారిత్రక నేపథ్యం ఉన్న ప్రాంతం పల్నాడు. మహాభారత యుద్ధ గాథను పోలిన అన్నదమ్ముల మధ్య వైరం కారణంగా.. యుద్ధం పల్నాడు ప్రాంతంలో కూడా జరిగింది. భారతంలో జూదం కారణంగా అన్నదమ్ముల మధ్య వివాదం మొదలైతే పల్నాడులో కోడి పుంజుల ఫైట్ తో రెండు రాజ్యాల మధ్య యుద్ధం జరిగింది. దీంతో పల్నాడు కోడిపుంజుకి ప్రత్యేక గుర్తింపు వచ్చింది. పౌరుషాలకు పల్నాడు కోడి పెట్టింది పేరు ఇప్పుడు ఆ కోడి పుంజుతో పాటు పల్నాడు గొర్రెకు జిఐ గుర్తింపు లభించింది.

నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ సమీపంలో నల్లమల అటవీ ప్రాంతం ఆనుకొని పల్నాడు విస్తరించింది. పల్నాడు ప్రాంతం భౌగోళికంగా కీలకమైన ప్రాంతంగా భావిస్తారు. అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే పల్నాడులో గతంలో వెనుబాటుతనం ఉండేది. సాగర్ ప్రాజెక్ట్ రావడంతో వ్యవసాయం అభివృద్ధి చెందింది. అంతేకాదు కాలక్రమేణ పగ, ప్రతికారాలు తగ్గాయి. ప్రస్తుతం పల్నాడు ప్రాంతంలో గొర్రెకు జిఐ గుర్తింపు రావటంతో మరోసారి ఈ ప్రాంతం దేశవ్యాప్తంగా చర్చనీయాంశ మయింది. అనేక ప్రత్యేకతలు, జీన్స్ ఉన్న గొర్రెలా స్థానిక వెటర్నరీ అధికా రులు పల్నాడు గొర్రెను గుర్తించి గత పదిహేనేళ్లుగా పరిశోధనలు చేస్తున్నారు. ఈక్రమంలోనే ప్రత్యేక లక్షణాలు ఉన్న నాటు గొర్రెగా గుర్తించారు. తిరుపతి కేంద్రంగా ఉన్న ఎస్వీ వెటర్నరీ వర్సిటీ శాస్త్రవేత్తలు గొర్రెల బాహ్య, జన్యు లక్షణాలు, వాటి జనాభా స్థితిగతులపై చేసిన పరిశోధనలను నేషనల్ బ్యూరో ఆఫ్ యానిమల్ జెనెటిక్ రిసోర్సెస్ సంస్థకు పంపించారు. స్థానిక శాస్త్రవేత్తలు పంపించిన అన్ని అంశాలను పరిశీలించిన సంస్థ పల్నాడు గొర్రెను ప్రత్యేక జాతిగా గుర్తించి భౌగోళిక గుర్తింపు ఇచ్చింది.

స్థానికంగా కూడా పల్నాడు ప్రాంతంలో లభించే గొర్రెలకు మంచి డిమాండ్ ఉంది. అన్ని వాతావరణాలను తట్టుకొని పెరగగలవన్న నమ్మకం స్థానికంగా ఉండే గొర్రెల కాపరుల్లో ఉంది. దీంతో గొర్రెలను పెంచుకునే యజమానులు.. ఈ ప్రాంత గొర్రెలను సుదూర ప్రాంతాల నుండి వచ్చి కొనుగోలు చేస్తుంటారు. ఇప్పుడు జిఐ గుర్తింపు లభించడంతో దేశ వ్యాప్తంగా మరోసారి ఈ ప్రాంతం పేరు వినిపిస్తుందని స్థానిక గొర్రెల కాపరులు అంటున్నారు.

రాష్ట్రంలో ప్రజలందరూ చంద్రబాబు కోసం ఎదురుచూస్తున్నారు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): చంద్రబాబు నాయుడు దార్శనికత ఏమిటో హైదరాబాద్ ఐటీ , ప్రపంచం నలుమూలలో ఐటీ ఉద్యోగులను అడిగితే తెలుస్తుందని మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పీలా గోవింద సత్యనారాయణ గారు అన్నారు.దేశంలో పారిశ్రామిక వేత్తలకు ఐటీ అంటే చంద్రబాబు నాయుడుగుర్తుకు వస్తారని కల్లి మద్యం, హత్యలు అంటే జగన్ రెడ్డి గుర్తుకు వస్తారని ఆరోపించారు.చంద్రబాబు నాయుడు పై ఎన్ని అక్రమ కేసులు పెట్టినా ప్రజల నుండి దూరం చేయలేరు అని అన్నారు. ఈ రోజు అనకాపల్లి మండలం, కొత్తూరు మేజర్ పంచాయతీలో తొమ్మిదోవ రోజు రిలే నిరాహారదీక్షలలో వారు పాల్గొన్నారు.ఈ సంధర్భంగా దీక్షలలో జనసేన పార్టీ శ్రేణులు పాల్గొని తమ మద్దతును తెలిపారు. టీడీపీ జనసేన పొత్తుతో వైకాపా జగన్ రెడ్డి ప్రభుత్వం చిత్తు చిత్తుగా ఓడిపోతుందని ఆరోపించారు. చంద్రబాబు నాయుడు పై అక్రమ కేసులకు సహకరించిన ఐపిఎస్ ఐపిఎస్ లపై ప్రైవేటు కేసు వేస్తాం అని హెచ్చరించారు. జగన్ రెడ్డి ఇలాంటి విధ్వంసాలు సృష్టిస్తే రాష్ట్రంలోకి పెట్టుబడుల ఎలా వస్తాయని ప్రశ్నించారు. కొత్తూరులోని రిలే నిరాహారదీక్షలలో కల్లు గీత కార్మికులు తమ మద్దతును తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పచ్చికూర రాము, మెడిశెట్టి రాధా,మెడిశెట్టి నూకరాజు, సేనాపతి స్వరూపా, కోనా కుమారీ, కోనా శ్రీను, వేజెళ్ల వర్మ, బర్ల నాగ రాజు , కాయల మురళి, పెంటకోట రాము, కర్రి బాబీ, పొలరపు త్రినాథ్, సిద్ధి రెడ్డి శ్రీనివాసరావు,వనుము శ్రీనివాసరావు రాష్ట్ర యాత కన్వీనర్, కట్టా మాణిక్యం పాల్గొన్నారు

ఉపమాకలో సప్పరంపై శ్రీనివాసుడు

నక్కపల్లి, (విశాఖ సమాచారమ్): పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి మండలం ఉపమాక క్షేత్రంలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా సప్పరం వాహనంపై శ్రీనివాసుడి తిరువీధి సేవ ఘనంగా జరిగింది. ముందుగా కొండపైన, కింద పున్న ఆలయాల్లో స్వామివారికి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు, ధూప,దీప నైవేద్య నీరాజన మంత్రపుష్పాలు, బాలభోగ, రాజ భోగ నివేదనలు సమర్పించారు. అనంతరం సప్పరం వాహనంపై ఉభయ దేవేరులతో కూడిన స్వామివారిని పట్టుపీతాంబరాలతో అలంకరించి మాడ వీధుల్లో ఊరేగించారు. తదుపరి భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకులు గొట్టుముక్కల ప్రసాదాచార్యులు, సంకర్షణపల్లి కృష్ణమాచార్యులు, పీసపాటి శేషాచార్యులు, భాగవతం సాయి గోపాలాచార్యులు, నండూరి రాజ గోపాలాచార్యులు, రేజేటి సింగరాచార్యులు, శివాలయం చైర్మన్ చెరుకూరి వెంకటేశ్వరరావు, గురుభవానీ డి.రాంబాబు తదితరభక్తులు పాల్గొన్నారు.

ఆగస్టులో దేహదారుఢ్య పరీక్షలకు హాజరుకాని అభ్యర్థులు ఈనెల23న హాజరు కావచ్చు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): పోలీసు నియామక పక్రియలో భాగంగా విశాఖపట్నం జోన్ కు సంబంధించి ఎస్సై ఉద్యోగాల ప్రాథమిక రాత పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు విశాఖపట్నం, కైలాసగిరి ఆర్మ్డ్ రిజర్వ్ పోలీసు మైదానంలో 2023 ఆగస్టు 25వ తేది నుండి దేహదారుఢ్య పరీక్షలు జరుగుతున్నాయి.

ఆగష్టు 25 వ తేది నుండి ఇప్పటి వరకు దేహదారుఢ్య పరీక్షలకు హాజరు కాని ఎస్సై అభ్యర్థులు సెప్టెంబర్ 23 వ తేదిన హాజరు కావచ్చు. ఇప్పటివరకు హాజరుకాని మహిళా అభ్యర్థులు సెప్టెంబర్ 22న హాజరు కావచ్చునని డీజజి గారు తెలిపారు.

ఘనంగా మహాకవి గురజాడ 161 వ జయంతి వేడుకలు

విజయనగరం: మహాకవి గురజాడ 161 వ జయంతి వేడుకలను వారి గృహం వద్ద గురువారం ఘనంగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి తెలిపారు. ఉదయం .09.30 గంటలకు గురజాడ అప్పారావు గారి విగ్రహమునకు పూలమాలాలంకరణ గావించి, జ్యోతి ప్రకాశనం చేసి ఘనంగా నివాళులు అర్పించడం జరుగుతుందన్నారు.

ఉ.గం.09- 45 కు గురజాడ అప్పారావు ఉపయోగించిన వస్తువులతో వారి స్వగృహం నుండి గురజాడ అప్పారావు వారి కాంస్య విగ్రహము వరకు ఊరేగింపు కార్యక్రమం ఉంటుందని, ఉ.గం.10-00 కు గురజాడ అప్పారావు గారి కాంస్య విగ్రహమునకు పురప్రముఖులతో పూలమాలాలంకరణ మరియు "దేశమంటే మట్టి కాదోయ్" సామూహిక దేశభక్తి గీతాలాపన జరుగుతున్నారు. ఉ.గం.10-15 కు ప్రముఖుల సందేశాలు ఉంటాయని, ప్రజలంతా ఆహ్వానితులేనని, ఈ కార్యక్రమములో అందరూ పాల్గొనాలని కోరారు.

రావికమతంలో "జగనన్నకు చెబుదాం

అనకాపల్లి/రావికమతం, (విశాఖ సమాచారమ్): జగనన్నకు చెబుదాం (స్పందన) కార్యక్రమంలో వచ్చిన అభ్యర్థనలు, సమస్యలన్నింటిని వెంటనే పరిష్కరించాలని పరిష్కారం కాని వాటికి స్పష్టమైన సమాధానం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి అధికారులను ఆదేశించారు. జిల్లాలో జగనన్నకు చెబుదాం (స్పందన) కార్యక్రమం బుధవారం రావికమతం మండల కేంద్రంలో నిర్వహించారు. మండలంలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు వచ్చి వారి సమస్యలను కలెక్టర్ కు విన్నవించుకున్నారు. స్పందన కార్యక్రమానికి 282 వినతులు ఫిర్యాదులు వచ్చాయి. వీటిలో ఎక్కువగా భూతగాదాలు భూమి పట్టాలు ఇవ్వాలని ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని,తాగునీరు, సాగునీరు, దగ్గరలో వైద్య, సదుపాయాలు కావాలని విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి, అసిస్టెంట్ కలెక్టర్ సుధర్జ్ రాజ్, నర్సీపట్నం ఆర్డిఓ జయరాం, డిఆర్ డిఓ పిడి మీ పతి వివిధ శాఖల జిల్లా అధికారులు, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విశాఖ సమాచారమ్
ప్రతులకు, ప్రకటనలకు
సెల్: 9393949345, 8247526179

వైజాగ్‌లో వినాయక నిమజ్జనానికి భారీ ఏర్పాట్లు



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖలో వినాయక చవితి ఉత్సవాలు అట్టహాసంగా జరుగుతున్నాయి. ఇదే సమయంలో నిమజ్జనానికి సంబంధించిన ఏర్పాట్లపై అధికారులు దృష్టి సారించారు. ప్రధానంగా పోలీస్, జీవీఎంసీ, రెవెన్యూ, ట్రాన్స్ కో, ఆర్ అండ్ బి లాంటి ఏజెన్సీల సహకారంతో నిమజ్జనానికి పక్కా ఏర్పాట్లను ప్రారంభించింది అధికార యంత్రాంగం. ముందుగా ఏ ఏ ప్రాంతాల్లో ఎక్కువ విగ్రహాలు ఉన్నాయ్.. వాటిని సమీపంలో ఎక్కడ నిమజ్జనం చేయాలన్న దిశగా అధికారులు రూట్ మాప్ తయారు చేస్తున్నారు. అదే విధంగా అనుమతి తీసుకున్న విగ్రహాల కమిటీ లకు కూడా నిమజ్జనానికి వాళ్ళు ఎంపిక చేసుకున్న రూట్ మ్యాప్‌ను ఇవ్వాలని కోరుతున్నారు పోలీసులు. తద్వారా ఆయా ప్రాంతాలలో చెట్లు లాంటివి అడ్డం ఉన్నా వాటిని తొలగించడం, విద్యుత్ లైన్లను సరి చేయడం, రూట్ క్లియర్ చేయడం లాంటి పనులకు సిద్ధం అవుతున్నాయి ప్రభుత్వ ఏజెన్సీ లు . ఇప్పటికే ప్రారంభం అయిన నిమజ్జనం 28 న పూర్తి కానుంది.

10 లోకేషన్స్, 40 మంది గజ ఈతగాళ్లు

హైదరాబాద్‌లోని హుస్సేన్ సాగర్ మాదిని విశాఖలో ఎక్కువ భాగం బంగాళాఖాత సముద్ర తీరంలో ఈ నిమజ్జనం జరుగుతుంటుంది. తీరం చుట్టూ నగరం ఉండడంతో ఎక్కడికక్కడ సమీప విగ్రహాలను నిమజ్జనం చేయాలని నిర్ణయించారు. ప్రధానంగా నిమజ్జనానికి సంబంధించి 10 బీచ్ లను గుర్తించారు. ఆ 10 బీచ్ లలో కూడా ఎక్కువగా ఆర్ కే బీచ్ లోనే ఎక్కువ విగ్రహాలు నిమజ్జనం చేస్తారు. అలాగే ఆర్ కే బీచ్ నుంచి రిషికొండ, భీమిలి బీచ్ వరకూ ఐదు స్పాట్ లు, జన సమ్మర్దం ఎక్కువగా ఉండే సింధియా, గాజువాక, ఏరాడ, అచ్యుతాపురం ప్రాంతాల్లో మరి కొన్ని స్పాట్స్ ను గుర్తించారు అధికారులు. వీటితో పాటు కొన్ని స్థానిక చెరువులను కూడా గుర్తించిన పోలీసులు అక్కడ కూడా అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు .

గుర్తించిన ప్రాంతాలలో క్రేన్లు, సీ సీ కెమెరాలతో పాటు 40 మంది గజ ఈతగాళ్లను కూడా సిద్ధం చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అన్ని సీసీ కెమెరాలను కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి దానికి అనుసంధానం చేసి అక్కడ పర్యవేక్షణ కోసం ఒక డిఎస్పీ స్థాయి అధికారిని నియమించారు. దీంతో నిరంతరం పర్యవేక్షణలో ఉంటూ అవసరమైన సూచనలను కంట్రోల్ రూం నుంచే ఇచ్చే విధంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి.

గణనీయంగా తగ్గిన విగ్రహాలు

వాస్తవానికి 2019 లో విశాఖలో దాదాపుగా 2500 విగ్రహాలు ఉండేవి. ఆ తర్వాత కోవిడ్ ప్రభావంతో అవి గణనీయంగా తగ్గాయి. ఈ ఏడాది వాటి సంఖ్య 1000 లోపే అంటే ఏ స్థాయిలో తగ్గాయో అర్థం చేసుకోవచ్చు. దానికి ప్రధానమైన కారణం కోవిడ్ భయం తో పాటు గతం కంటే పోలీస్ ఆంక్షలు కూడా పెద్ద ఎత్తున పెరిగాయి. దాంతో పాటు ఈసారి ఆర్థిక మాంద్యం కూడా తోడైంది. దీంతో మండపాల ఏర్పాటుకి పెద్దగా ఆసక్తి చూపలేదన్న వివరణలు వినిపిస్తున్నాయి. దీంతో సంఖ్య మొత్తం వెయ్యిలోపే ఉండడంతో వాటిని వీలైనంత త్వరగా నిమజ్జనం పూర్తి చేయాలన్న ఆలోచనలో పోలీసు అధికారులు ఉన్నారు. రాత్రి 11 గంటల లోపే నిమజ్జనం పూర్తి చేయాలని నిర్వాహకులకు ఇప్పటికే పోలీసు అధికారులు సూచించారు.

100 అడుగుల విగ్రహాలను ఎక్కడికక్కడే నిమజ్జనం

ఈసారి రెండు తెలుగు రాష్ట్రాలలో పోలిస్తే విశాఖలో భారీ విగ్రహాల ఏర్పాటు ఎక్కువగా జరిగింది. ముఖ్యంగా వంద అడుగులకు పైబడిన విగ్రహాలు నగరంలో మూడు ప్రాంతాల్లో నెలకొన్నాయి. వాటిల్లో గాజువాక లంక గ్రౌండ్స్ లో 117 అడుగుల భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేయగా, బీహెచ్ఈఎల్ దగ్గర 112 అడుగులు, అలాగే దొండపర్తిలో 108 అడుగుల భారీ విగ్రహాలు ఏర్పాటు చేశారు వాటిని అక్కడి నుంచి సముద్ర తీరానికి నిమజ్జనానికి తరలించడంలో అనేక ఇబ్బందులు జరిగే అవకాశం ఉండడంతో స్థానికంగానే ఫైర్ ఇంజన్ల సహాయంతో, లేదంటే ఉన్న ప్రాంతాల్లోనే నిమజ్జనం చేయాలని అధికారులు సూచించారు. గతంలో కూడా ఇలానే చేశారు. దీంతో 100 అడుగుల పైబడి విగ్రహాల నిమజ్జన కార్యక్రమం ఎక్కడికక్కడే జరగనుంది. మొత్తానికి నిమజ్జన యాత్ర కూడా అత్యంత శోభాయమానంగా చేయడానికి నిర్వాహకులు సిద్ధమవుతున్న పరిస్థితి విశాఖలో కనిపిస్తుంది.

క్లాసిఫైడ్స్, ప్రకటనల కొరకు సంప్రదించండి
8885687610,
7981904385

రేవిడిలో మెహర్ బాబా మందిర 15వ వార్షికోత్సవం

నర్సీపట్నం, (విశాఖ సమాచారమ్): రేవిడిలో ఈనెల 24వ తేదీ ఆదివారం మెహర్ బాబా రేవిడ్ మందిర 15వ వార్షికోత్సవ వేడుక నిర్వహిస్తున్నట్టు బాబా ప్రేమికులు నిర్వాహకులు ఎంఎస్ బాపిరాజు తెలిపారు నేటికీ 14 సంవత్సరములు పూర్తి చేసుకుని 15వ సంవత్సరం అడుగు పెడుతున్న సందర్భంగా అవతార్ మెహర్ బాబా సహవాస్ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి నట్టుగా ఆయన తెలిపారు ఈ కార్యక్రమానికి శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, తుంపాల, నర్సీపట్నం బాబా కేంద్రాల ప్రేమికులే కాకుండా వివిధ కేంద్రాల బాబా ప్రేమికులు ఈ సహ వాసు కార్యక్రమంలో పాల్గొంటారని ఆయన తెలిపారు అదే రోజు బాబా వారి నగర సంకీర్తన, బాబా మందిరంలో కీర్తనలు, వివిధ సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి నట్టు ఆయన తెలిపారు ఈ కార్యక్రమం అనంతరం బాబా గారికి హారతి ఇచ్చి ప్రేమ విందు ఏర్పాటు చేసినట్లుగా ఆయన తెలిపారు ఈ కార్యక్రమానికి మెహర్ బాబా ప్రేమికులు అందరూ ఆహ్వానితులే అని ఆయన తెలిపారు.

అర్జీదారుల సమస్యలను పరిష్కరించాలి: కలెక్టర్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): జగనన్నకు చెబుదాం కార్యక్రమం ద్వారా ప్రజల నుండి స్వీకరించిన అర్జీలను నిర్ణీత కాలపరిమితిలోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా ఏ మల్లికార్జున అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం గోపాలపట్నం మండలం, శాంతినగర్ సచివాలయం కమ్యూనిటీ హాల్ నందు లో మండల స్థాయి ''జగనన్నకు చెబుదాం '' (స్పందన) కార్యక్రమం నిర్వహించారు. గోపాలపట్నం మండల పరిధిలో ఉన్న గ్రామ ప్రజల నుంచి వచ్చిన అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సాధారణంగా ప్రతి సోమవారం జిల్లా ప్రధాన కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జగనన్నకు చెబుదాం కార్యక్రమం ''జగనన్నకు చెబుదాం '' (స్పందన) జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలకు మరింత చేరువ చేయాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం మండల స్థాయిలో నిర్వహించేందుకు ఏర్పాటు చేసిందని చెప్పారు. దీనిలో భాగంగా సెప్టెంబర్ 8వ తేది నుండి అక్టోబర్ 13 వ తేది వరకు బుధవారం, శుక్రవారం వారంలో రెండు రోజులలో మండల కేంద్రాలలో నిర్వహిస్తున్నామని చెప్పారు. జిల్లా లో గల ప్రతి మండలాన్ని కవర్ చేసే విధంగా ఈ కార్యక్రమాన్ని నిర్దేశిత తేదీలలో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. దీనిలో భాగంగా ఈరోజు గోపాలపట్నం మండల కేంద్రంలో జగనన్నకు చెబుదాం (స్పందన) నిర్వహించామని తెలిపారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో అందుకున్న విజ్ఞప్తులకు నాణ్యమైన పరిష్కారాలు అందించాలని, ఫిర్యాదులు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అధికారులందరూ ప్రజల నుంచి వచ్చిన అర్జీలపై పూర్తి శ్రద్ధతో ఉండాలని అన్నారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీలను పూర్తిగా పరిశీలించి సరైన సమాధానం ఇవ్వాలని అన్నారు. నిర్దేశించిన సమయంలో గా సమాధానం ఇవ్వాలని ఆదేశించారు. ఇప్పుడు ఇచ్చిన అర్జీలను జెకేసి పోర్టల్ నందు అప్లోడ్ చేయడం జరుగుతుందని అన్నారు. ప్రతి అధికారి తమ శాఖ కు చెందిన అన్ని అర్జీలు పరిశీలించి పరిష్కార మార్గం చూపాలని తెలిపారు. ముఖ్యంగా సచివాలయ సిబ్బంది జేకేసి పై పూర్తి శ్రద్ధ వహించి పనిచేయాలన్నారు. వచ్చిన అర్జీలలో 90 శాతం సచివాలయాల పరిధిలోనే ఉంటున్నాయని పేర్కొన్నారు. అర్జీలు బియాండ్ ఎస్ఎలవి లో లేకుండా చూడాలని అన్నారు. అర్జీల పరిష్కార కొరకు సమయం అవసరమైనట్లయితే అర్జీదారు లకు కారణం తెలపాలని పేర్కొన్నారు. హెచ్వోడీ లందరూ ఈ కార్యక్రమం పై పూర్తి శ్రద్ధ వహించి పనిచేయాలన్నారు. వచ్చిన అర్జీలలో ప్రధానంగా రెవెన్యూ, జివిఎంసి , హౌసింగ్ , ఇతర శాఖలకు చెందినవి ఉన్నాయని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజల నుండి వచ్చిన విజ్ఞప్తులను సకాలంలో విచారణ జరిపి సత్వర చర్యలు తీసుకుంటామని అన్నారు.

బుధవారం నిర్వహించిన గోపాలపట్నం మండల స్థాయి జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి 33 విజ్ఞప్తులు అందాయి.

ఈ కార్యక్రమంలో జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ , జాయింట్ కలెక్టర్ కె ఎస్ విశ్వనాథన్ , విశాఖ డెయిరి మరియు APMSMEDC చైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్, జీవీఎంసీ ఉప మేయర్ బియ్యాని శ్రీధర్, జీవీఎంసీ కో ఆప్షన్ సభ్యులు బెహరా భాస్కర్ రావు, ఆర్డీవో హుస్సేన్ సాహెబ్, పోలీస్ అధికారులు, వివిధ శాఖల జిల్లా , డివిజన్, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

సి సి రోడ్డు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

పరవాడ, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా పరవాడ మండలం వాడచీపురుపల్లి పంచాయతీ వాడచీపురిపల్లి నుండి విస్సన్నపేట వరుకు 82.60 లక్షల రూపాయలు పంచాయతీ రాజ్ ప్రాజెక్ట్స్ నిధులతో నిర్మించనున్న సి.సి రోడ్ ను ముఖ్యఅతిథిగా విచ్చేసిన పెందుర్తి శాసనసభ్యులు అదీప్ రాజ్ , ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మి శ్రీనివాసరావు బుధవారం శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ రోడ్ నిమిత్తం 82.60 లక్షల నిధులు మంజూరు అయ్యాయని , ఆ నిధులతో త్వరగా రోడ్ ను పూర్తి చేసి గ్రామ ప్రజలకు ఉపయోగ పడేలా చెయ్యాలని సంబంధిత అధికారులు కు ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రం లో రోడ్ల అభివృద్ధి కి వైకాపా ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తుందని అందులో భాగంగానే నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధి కి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి ప్రభుత్వానికి నివేదికలు అందించి నిధులు మంజూరుకు కృషి, చేస్తున్నామని అన్నారు., ఇప్పటికే నియోజకవర్గంలో పలు ఆర్ అండ్ బి రోడ్లులకు మరమ్మతులు చేసి అభివృద్ధి చేశామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రాము నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు కోన రామారావు, మండల జెసి ఎస్ కన్వీనర్ వెన్నెల సన్యాసిరావు, పరవాడ సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు, ఎంపీడీఓ హేమ సుందరరావు, భరణికం సర్పంచ్ పెదిశెట్టి పూజ శేఖర్, నాయుడు పాలెం సర్పంచ్ కుంద్రాపు పరలక్ష్మి, సీతారామయ్య సర్పంచులు, ప్రభుత్వ అధికారులు , సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

జీఎస్పీ డిజిటల్ నూతన చిత్రానికి శ్రీకారం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): మోడల్ ఆశా యాదవ్ ప్రధాన తారాగణంగా, గీతా ప్రసాద్ దర్శకత్వంలో, జీఎస్పీ డిజిటల్ మూవీ మేకర్స్ పతాకంపై, జగన్ పాడెం నిర్మాతగా, నూతన చిత్రం స్థానిక ఆదర్శనగర్ సినీ కార్యాలయంలో ఘనంగా ప్రారంభించారు. స్క్రిప్ట్ దేవుడు పటాలపై ఉంచి , ఆషా యాదవ్. పై తొలి క్లాపునిచ్చారు, ఈ సందర్భంగా పురస్కరించుకొని దర్శకుడు గీత ప్రసాద్ మాట్లాడుతూ హీరోయిన్ ఓరియంటెడ్ చిత్రంగా ఈ సినిమాని తీర్చేదిద్దరున్నట్టు తెలియజేశారు, క్రైమ్ సస్పెన్స్ థ్రిల్లర్ నేపథ్యంలో చిత్ర కథ నడుస్తుందని మంచి మంచి లొకేషన్స్ ని ఎంచుకోవడం జరిగిందని తెలియజేశారు హీరోయిన్ ఆషా యాదవ్ మాట్లాడుతూ, తాను ఏంటో హిందీ సినిమాలలో నటించినప్పటికీ, టాలీవుడ్ పరిశ్రమలో పరిశ్రమలో నటించడం ఆనందదాయకమనిఅందాలు చూడ ముచ్చటగా ఉన్నాయని నన్ను ఎంచుకొని ఈ సినిమాలో అవకాశం కల్పించిన దర్శక నిర్మాతకులకు కృతజ్ఞతలు అందామె. సినీ నటుడు బాబుదేవ్ మాట్లాడుతూ గీత ప్రసాద్ తో పని చేయడం చాలా ఆనందదా యకమని తనతో ఇదివరకే చాలా చిత్రాల్లో నటించానని. కెమెరా ఎడిటింగ్ మ్యూజిక్ క్రిం ప్లే తను నిర్వహించడం ఆనందదాయకమని. ఈ చిత్రంలో అవకాశం కల్పించిన దర్శక నిర్మాతకు కృతజ్ఞతలు తెలియజేశారు యాదవ్ పాడెం జగన్ కృష్ణంరాజు రవినాథ్ నాయక్ మరియు సునీత, ఆర్కే సింగ్ బాబు దేవ్, రమ్య, తదితరులుగా, కో డైరెక్టర్ ఆర్కే సింగ్. అసోసియేట్ డైరెక్టర్ కృష్ణంరాజు. మాటలు ఎడిటింగ్ మ్యూజిక్ స్క్రీనింగ్ ప్లే స్క్రీన్ ప్లే, దర్శకత్వం., గీతా ప్రసాద్,, నిర్మాత,, జగన్ పాడెం.

Rotary
CREATE HOPE in the WORLD

Lanugural Officer

Gordon R. Mclnally
President 2023-24

INVITATION
Host Club President and Members of
Rotary Club of Greater Visakha
Cordially Invites you to the
సంఘమిత్ర
SANGAMITHRA

Subbarao Ravuri (Datta)
Governor 2023-24

Our Chief Guest

Rtn PDG. Ch. Kishore

REGIONAL SEMINAR ON
ROTARY PUBLIC IMAGE
(For Visakhapatnam District Clubs)
On Sunday the 24th September 2023
from 4:00 pm Onwards
Hotel Rockdale, Ramnagar, Visakhapatnam

AV Ranga Rao
District Chair - Public Image

Registration Fees
@ Rs. 250/- Per Member

Rtn P. Nagaraju
President

Rtn M. Varma Raju
Secretary

Payment Through QR Code

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 9949413661, Simhachalam : Cell: 96660 15921, Pardwada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999, Vsp City : 8885687610, VSP : 7981904385, 8885687610, Maddilapalem : 9966708776, Yelamanchili : 9441356676